ప్రభాత jayabheridaily.com తెలుగు దినపత్రిక

# జయభేరి

ప్రజల పక్షాన అ...

23-04-2024
మంగళవారం
మల్కాజిగిరి

సంపుటి : 01 | ... 246 | పేజీలు : 8 | వెల : 4

jayabherinews

జయభేరి దినపత్రిక జయభేరి చానల్లో నికార్సైన జర్నలిస్టులుగా నిలబడాలనుకుంటున్నారా..

ఆసక్తి కలిగిన యువతీ యువకులకు అవకాశం

అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యత

jayabherinews@gmail.com

jayabheridaily.com

+91 9391 544 889

JB జయభేరి

- ప్రధాని మోదీకి ఓటమి భయం
- అందుకే మతాల మధ్య చిచ్చు పెడుతున్నారు
- ఏం చేసినా.. వచ్చేది ఇండియా కూటమి సర్కారే
- రాష్ట్రంలో కాంగ్రెస్‌ను ఓడిస్తే పథకాలు ఆగిపోతయ్
- అక్కడ మోదీ, ఇక్కడ కేసీఆర్.. ఇద్దరూ తోడు దొంగలే
- వరి వేస్తే ఉరేనన్న చరిత్ర కేసీఆర్‌ది..
- ఆదిలాబాద్‌కు వర్సిటీ మంజూరు చేస్తా
- పదేళ్లు వారిని చూశారు.. ఇక కాంగ్రెస్‌ను దీవించండి
- జీవన్‌రెడ్డిని గెలిపిస్తే కేంద్ర మంత్రిని చేసే బాధ్యత నాది
- పసుపు బోర్డు ఏర్పాటు జీవోలో నిజామాబాద్ పేరేది?
- మల్కాజిగిరి ప్రజలను మరిచిపోను
- బండిని, గుండును ప్రజలు నమ్మరు: సీఎం రేవంత్
- ఆదిలాబాద్, నిజామాబాద్, మేడ్చల్‌లో కాంగ్రెస్ సభలు



# పదేళ్లు వారిని చూశారు.. ఇక కాంగ్రెస్‌ను దీవించండి

**జయభేరి, మేడ్చల్/నిజామాబాద్/ఆదిలాబాద్ :**

ప్రధాని మోదీకి ఓటమి భయం పట్టుకుందని, అందుకే మతాల మధ్య చిచ్చు పెడుతున్నారని, ప్రజల మధ్య విద్వేషాలను రెచ్చగొడుతున్నారని సీఎం రేవంత్‌రెడ్డి ఆరోపించారు. ఇండియా కూటమి అధికారంలోకి వస్తే హిందువుల ఆస్తులను గుంజుకొని ముస్లింలకు పంచుతారన్న మోదీ ఆరోపణలను ఆయన ఖండించారు. ‘‘ఇది సాధ్యమేనా.!? రాజ్యాంగం ప్రకారం ఎవరి ఆస్తులను ఎవరూ తీసుకునే హక్కు లేదు. దేశాన్ని మత ప్రాతిపదికన విభజించి రాజకీయ లబ్ధి పొందాలని మోదీ చూస్తున్నారు’’ అని విమర్శించారు. నిజామాబాద్, ఆదిలాబాద్ జిల్లా కేంద్రాలతోపాటు మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలోని అంతాయపల్లిలో సోమవారం నిర్వహించిన జనజాతర సభల్లో సీఎం రేవంత్‌రెడ్డి మాట్లాడారు. మతాల ఆధారంగా ఎవరి నమ్మకాలు వారికి ఉంటాయని, దేవుడు గుడిలో ఉండాలని, భక్తి గుండెల్లో ఉండాలని అభిప్రాయపడ్డారు. రాముడు బీజేపీ వాళ్లకే కాదు.. తమకూ దేవుడేనని, ఇతర దేవుళ్లను కూడా తాము ఆరాధిస్తామని తెలిపారు. నేను హిందువునైనందుకు గర్విస్తానని, అదే సమయంలో ఇతర మతాలను గౌరవిస్తానని స్పష్టం చేశారు. మతసామరస్యాన్ని కాపాడే కాంగ్రెస్‌ను గెలిపించాలని పిలుపునిచ్చారు. ‘‘రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వాన్ని పడగొట్టాలని ఢిల్లీలో మోదీ, గల్లీలో కేసీఆర్ ప్రయత్నిస్తున్నారు. సీఎంగా కేసీఆర్, పీఎంగా మోదీ పదేళ్ల పాటు ఉండి.. ఏ ఒక్క హామీనీ అమలు చేయలేదు. వంద రోజుల్లోనే ఇన్ని సంక్షేమ పథకాలను అమలు చేసిన మా ప్రభుత్వాన్ని మాత్రం పడగొట్టాలంటున్నారు. మరి పదేళ్లు అధికారంలో ఉన్నోళ్లను నడి బజార్‌లో ఉరి తీయాల్నా.. వంద మీటర్ల గోతి తీసి పాతి పెట్టాల్నా మీరే నిర్ణయించాలి.. అయినా, మా ప్రభుత్వాన్ని ఎందుకు కూలగొట్టాలి? మహిళలకు బస్సుల్లో ఉచిత ప్రయాణం కల్పించినందుకా? లేక రాజీవ్ ఆరోగ్య శ్రీ పరిమితిని రూ.10లక్షలకు పెంచినందుకా? 40లక్షల కుటుంబాలకు రూ.500కే గ్యాస్ సిలిండ్ ఇస్తున్నందుకా? ప్రతి పేదవాడికి 200 యూనిట్ల ఉచిత కరెంటు ఇస్తున్నందుకా?’’ అని ప్రశ్నించారు. తమ పథకాలను చూసి మోదీ, కేసీఆర్ కళ్లల్లో నిప్పులు పోసుకుంటున్నారని విమర్శించారు. వంద రోజుల్లోనే 30వేల ఉద్యోగాలు ఇచ్చిన తమ సర్కారును పడగొడితే నిరుద్యోగులు చూస్తూ ఊరుకుంటారా!? అని ప్రశ్నించారు. తెలంగాణలో ప్రజాపాలన మొదలైందని, ఆరు గ్యారెంటీల్లో ఇప్పటికే ఐదింటిని అమలు చేశామని గుర్తు చేశారు. బాసర సరస్వతీ దేవి సాక్షిగా.. వచ్చే పంద్రాగస్టు లోగా 2లక్షల రుణమాఫీ చేసే బాధ్యత తనదని అన్నారు. రైతులు పండించిన ప్రతి ధాన్యపు గింజను కొంటామని, క్వింటాల్‌కు రూ.500బోనస్ ఇస్తామని భరోసా ఇచ్చారు. వారు కోరుకుంటున్నట్లు రాష్ట్రంలో కాంగ్రెస్‌ను ఓడగొడితే పథకాలన్నీ ఆగిపోయే ప్రమాదం ఉందని అన్నారు. వరి వేస్తే ఉరే అని చెప్పిన

...మిగతాది 2 లో



# ఎన్నికల ఫలితాలకు ముందే తొలి సీటు గెలిచేసిన బీజేపీ..

- లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీ ఖాతాలో తొలి గెలుపు! గుజరాత్ సూరత్ నియోజకవర్గంలో బీజేపీ అభ్యర్థి గెలిచారు. ఫలితాలు వెలువడకముందే ఇదెలా సాధ్యమైంది? అని అనుకుంటున్నారా? అయితే.. ఇది మీకసమే..

2024 లోక్‌సభ ఎన్నికలు ఇప్పుడే మొదలయ్యాయి. తొలి దశ పోలింగ్ ఏప్రిల్ 19న వెలువడతాయి. మొత్తం 7 దశల పోలింగ్ ప్రక్రియకు.. జూన్ 4న ఫలితాలతో ముగింపు పడుతుంది. అయితే.. ఫలితాలు బయటకు వచ్చేందుకు ఇంకా చాలా సమయం ఉన్నప్పటికీ.. బీజేపీ తన తొలి సీటును తన ఖాతాలో వేసుకుంది! గుజరాత్‌లోని సూరత్ నియోజకవర్గాన్ని బీజేపీ కైవశం చేసుకుంది. గుజరాత్ సూరత్ నియోజకవర్గానికి దాదాపు 10మంది వరకు

...మిగతాది 2 లో

# బెయిలివ్వొద్దు

## కవితే కీలకం..



- రౌస్ అవెన్యూ కోర్టులో సీబీఐ వాదనలు
- నేరానికి సంబంధించిన ఆధారాల్లేవు
- బెయిల్ ఇవ్వండి: కవిత తరఫు న్యాయవాది
- సీబీఐ కేసులో మే 2కు తీర్పు రిజర్వ్
- కవిత ఆధారాలను ధ్వంసం చేశారు: ఈడీ

**జయభేరి, న్యూఢిల్లీ, ఏప్రిల్ 22:**

ఢిల్లీ లిక్కర్ స్కామ్ కేసులో కల్వకుంట్ల కవితది కీలక పాత్ర అని రౌస్ అవెన్యూ కోర్టులో సీబీఐ బలమైన వాదనలను వినిపించింది. సీబీఐ తరఫు న్యాయవాది వాదనలను వినిపిస్తూ.. కవితకు బెయిల్ ఇస్తే.. ఆమె విడుదలయ్యాక సాక్షులను ప్రభావితం చేస్తారని వివరించారు. ఆమెకు బెయిల్ ఇవ్వొద్దని కోరారు. తనపై ఈడీ, సీబీఐ నమోదు చేసిన కేసుల్లో బెయిల్ మంజూరు చేయాలంటూ రౌస్ అవెన్యూ కోర్టును ఆశ్రయించిన విషయం తెలిసిందే..! ఈ పిటిషన్లపై ప్రత్యేక న్యాయమూర్తి కావేరి భవేజా సోమవారం వేర్వేరుగా విచారణ చేపట్టారు. ఉదయం సీబీఐ కేసుకు సంబంధించిన బెయిల్ పిటిషన్‌పై విచారణ జరిగింది. సీబీఐ తరఫున పంకజ్‌గుప్తా, కవిత తరఫున విక్రమ్ చౌదరి వాదనలను వినిపించారు. ‘‘ఈ కేసులో ఇప్పటి వరకు ఎటువంటి ఆధారాలు లేవు. కేవలం కొందరి వాంగ్మూలాల ఆధారంగానే కేసు నడుస్తోంది. ఆధారాల్లేకుండానే కవితను అరెస్టు చేశారు. ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ కస్టడీలో ఉండగానే, అవసరమేమీ లేకపోయినా సీబీఐ ఎలా అరెస్టు చేస్తుంది? దేశవ్యాప్తంగా సార్వత్రిక ఎన్నికలు జరుగుతున్నాయి. కవిత బీఆర్ఎస్ పార్టీకి స్టార్ కాంపెయినర్‌గా ఉన్నారు. చిదంరబం కేసులో తీర్పు కవిత విషయంలోనూ వర్తిస్తుంది. ఏడేళ్లలోపు శిక్ష పడే కేసులకు అరెస్టు అవసరం లేదు. పీఎంఎల్ఏ సెక్షన్ 45 ప్రకారం కవిత మహిళగా బెయిల్‌కు అర్హురాలు. సరైనా ఆధారాల్లేని ఈ కేసులో కవితకు బెయిల్ మంజూరు చేయండి’’ అని విక్రమ్ చౌదరి కోర్టుకు విజ్ఞప్తి చేశారు. ఇరుపక్షాల వాదనలను నమోదు చేసుకున్న కోర్టు.. తీర్పును మే 2వ తేదీకి రిజర్వ్ చేశారు. మనీలాండరింగ్ కేసులో బెయిల్ పిటిషన్‌కు సంబంధించి మధ్యాహ్నం విచారణ జరిగింది. ఈడీ తరఫున న్యాయవాది జోహెబ్ హుస్సేన్, కవిత తరఫున సీనియర్ న్యాయవాది అభిషేక్ సింఘ్వీ

...మిగతాది 2 లో

# మల్కాజిగిరి అభివృద్ధి నా భాద్యత



**జయభేరి, మేడ్చల్ :**

ఎలక్షన్ ఓరియెంటెడ్ ప్రోగ్రామ్ తప్ప.. పీపుల్ ఓరియెంటెడ్ ప్రోగ్రామ్స్.. గురించి రేవంత్ రెడ్డి అలోచన చెయ్యలేదు. నాలుకకు నరం లేకుండా హామీలు ఇచ్చారు. ఆగస్ట్ లో రుణమాఫీ అమలు చేస్తా అని రేవంత్ చెప్తున్నాడు. ఈ రాష్ట్ర ఆర్థిక పరిస్థితి తెలుసిన వాడిగా ఎలా నమ్మాలో అర్థం కావడం లేదు. లిక్కర్ అమ్మి వచ్చే ఆదాయం పాజిటివ్ ఆదాయం కాదు. పెరిగిన పెన్షన్ వల్ల 44 లక్షల మందికి : 23 వేల కోట్లు. 2500 రూపాయల చొప్పున కోటిన్నరమందికి 40 వేల కోట్లు అవుతుంది. ఇచ్చిన హామీలకు లక్ష కోట్లు అవుతుంది. ఎలా సాధ్యమో మేధావులు వారు చర్చ పెట్టాలి. నేను ఊరికే దండం పెట్టె కల్చర్ ఉన్నవాణ్ణి కాదు. సేవచేసే వాడిని. ఇందిరాపార్క్ దగ్గర వేసిన ప్రతి టెంట్ కింద నా గొంతుక వినిపించినవాన్ని. ఎవరు సేవకులు ఎవరు రియల్ ఎస్టేట్ వ్యాపారులు అనేది తెలుసుకొని ఓటు వేయించండి. బాజప్తా మోడీ దగ్గరికి వెళ్లి పనులు చేయించే సత్తా ఉన్నవాడిని. మల్కాజిగిరి అభివృద్ధి నా భాద్యత అని మల్కాజిగిరి పార్లమెంట్ బిజెపి అభ్యర్థి ఈటల రాజేందర్ అని అన్నారు.

మల్కాజిగిరి అసెంబ్లీ నియోజకవర్గం వినాయకనగర్ (137వ డివిజన్)లో వాకర్స్ తో సమావేశమై తనకు మద్దతు తెలపాలని అభ్యర్థించిన ఈటల రాజేందర్. ఈ సమావేశంలో కార్పొరేటర్ రాజ్యలక్ష్మి, బీజేపీ నాయకులు వీకే మహేష్, అపార్ట్మెంట్ అసోసియేషన్ ప్రతినిధులు

...మిగతాది 2 లో



# 5 లక్షలకు పైగా బోగస్ ఓట్లు తొలగింపు

- హైదరాబాద్ లో బోగస్ ఓట్లపై ఎన్నికల సంఘం జల్లెడ పట్టింది. గత ఏడాది జనవరి నుంచి దాదాపుగా 5 లక్షలకు పైగా నకిలీ ఓట్లను తొలగించారు. నకిలీ ఓట్ల తొలగింపు ఎన్నికల ఫలితాలపై ప్రభావం చూపనుందని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

**జయభేరి, హైదరాబాద్:**

హైదరాబాద్ జిల్లాలోని మొత్తం 15 అసెంబ్లీ నియోజకవర్గాలలో గత ఏడాది జనవరి నుంచి ఎన్నికల అధికారులు దాదాపు 5 లక్షలకు పైగా నకిలీ ఓట్లను తొలగించారు. అయితే ఈ బోగస్ ఓట్లన్నీ మైనారిటీ ఓటర్లు అధికంగా ఉన్న నియోజకవర్గాలకు చెందినవి కావడంతో త్వరలో జరిగే పార్లమెంట్ ఎన్నికల్లో ఎంఐఎం పార్టీపై ప్రభావం చూపే అవకాశాలు అధికంగా ఉన్నాయి. హైదరాబాద్ జిల్లా పరిధిలో మొత్తం 15 అసెంబ్లీ సెగ్మెంట్లలు ఉండగా.... ఎంఐఎం పార్టీ చేతిలో 7 నియోజకవర్గాలు ఉన్నాయి. ఇవే కాకుండా మరో మూడు నియోజకవర్గాల్లో మైనారిటీ ఓట్లు కీలకంగా మారాయి. అయితే నాంపల్లి అసెంబ్లీ నియోజకవర్గం నుంచి పలు మార్లు పోటీ చేసి ఓటమి పాలైన కాంగ్రెస్ నేత ఫిరోజ్ ఖాన్ ఎప్పటి నుంచో బోగస్ ఓట్లపై ఫిర్యాదులు చేస్తూనే ఉన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక బోగస్ ఓట్ల తొలగింపుపై ఫిరోజ్ ఖాన్ యుద్ధం మొదలు పెట్టారు. చివరకు న్యాయస్థానాన్ని సైతం ఆశ్రయించారు. ఆయనతో పాటు హైదరాబాద్ బీజేపీ ఎంపీ అభ్యర్థి కొంపల్లి మాధవి లత బోగస్ ఓట్లను తొలగించాలని ఎన్నికల అధికారులకు

...మిగతాది 2 లో

▶▶ మొదటిపేజీ తరువాయి

## ఇక కాంగ్రెస్‌ను దీవించండి

చరిత్ర కేసీఆర్‌దని సీఎం రేవంత్‌రెడ్డి ఆరోపించారు. అందుకే ఆయనను శాసన సభ ఎన్నికల్లో రాజకీయంగా ప్రజలు గోతి తీసి పాతిపెట్టారన్నారు. నిజామాబాద్ రైతులను మోసం చేస్తే శాశ్వతంగా రాజకీయ సమాధి చేస్తారని ఇక్కడి రైతులు నిరూపించారన్నారు. చక్కెర ఫ్యాక్టరీని తెరిపిస్తానని చెప్పి మాట తప్పిన కవితను 2019 ఎన్నికల్లో రాజకీయ సమాధి చేశారని గుర్తు చేశారు. ఇక, ఐదు రోజుల్లో పసుపు బోర్డు తీసుకువస్తానని హామీ ఇచ్చి గెలిచిన అర్వింద్.. ఆ తర్వాత పట్టించుకోలేదన్నారు. గత అక్టోబరులో పసుపు బోర్డుపై మోదీ ప్రకటన చేశారే కానీ, ఆ జీవోలో ఎక్కడ పెడతారో స్పష్టం చేయలేదన్నారు. స్పైసెస్ బోర్డును పసుపు బోర్డు అని నమ్మించే ప్రయత్నం చేస్తున్న అర్వింద్‌ను ఓడించాలని పిలుపునిచ్చారు. బండిని, గుండును ఇక్కడి ప్రజలు నమ్మబోరని అన్నారు. ఇచ్చిన హామీ మేరకు సెప్టెంబర్ 17లోగా మూతపడిన చక్కెర ఫ్యాక్టరీలను తెరిపించేందుకు కృషి చేస్తామని పేర్కొన్నారు. ఎవరెన్ని కుట్రలు చేసినా దేశంలో వచ్చేది ఇండియా కూటమేనని రేవంత్‌రెడ్డి అన్నారు. నిజామాబాద్ పార్లమెంట్ అభ్యర్థిగా జీవన్‌రెడ్డిని గెలిపిస్తే పార్టీ నేతలు సోనియాగాంధీ, రాహుల్‌గాంధీని ఒప్పించి కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి పదవి ఇప్పించే బాధ్యతను తాను తీసుకుంటానన్నారు. ప్రాణహితచేవెళ్ల ప్రాజెక్టులో భాగంగా తుమ్మిడిహెట్టి వద్ద ప్రాజెక్టును నిర్మిస్తామని, కేసీఆర్ హయాంలో తొలగించిన అంబేద్కర్ పేరునే మళ్లీ ప్రాజెక్టుకు పెడతామని స్పష్టం చేశారు. ఆదిలాబాద్ జిల్లాకు యూనివర్సిటీని మంజూరు చేస్తామన్నారు. మోదీ, కేడీ కలిసి సీసీఐ సిమెంట్ పరిశ్రమను మూసేశారని, ఆ ఫ్యాక్టరీని తెరిపించేందుకు శాయశక్తులా కృషి చేస్తామన్నారు. కుప్టి ప్రాజెక్టును పూర్తి చేసి, బోథ్‌ను అభివృద్ధి చేసే బాధ్యత తీసుకుంటామన్నారు. కడెం ప్రాజెక్టుకు మరమ్మతులు పూర్తి చేస్తామన్నారు. బీసీలకు దామాషా ప్రకారం నిధులు మంజూరు చేస్తామని భరోసా ఇచ్చారు. బయ్యారం ఉక్కు కర్మాగారం, రైల్వేకోచ్ ఫ్యాక్టరీ, ట్రిపుల్ ఐటీ, ఐటీఐఆర్ కారిడార్ వంటివి ఇవ్వకుండా మోసం చేసిన మోదీ.. సంకుచిత స్వభావంతో నిధులన్నీ గుజరాత్‌కే తరలిస్తున్నారని విమర్శించారు. మోదీకి ఓటేసినా, కేసీఆర్‌కు ఓటేసినా ఒక్కటేనని, వారిద్దరూ తోడుదొంగలని విమర్శించారు. తోడు దొంగల్లో ఒకరిని డిసెంబరు 7న బండకేసి కొట్టారని, రెండో దొంగను వచ్చే నెలలో గోడకేసి కొట్టాలని పిలుపునిచ్చారు. ఆదిలాబాద్ బరిలో ఉన్న ఆత్రం సుగుణను గెలిపించాలని కోరారు. కుట్ర చేసి కొడంగల్‌లో తనను ఓడిస్తే.. మల్కాజిగిరి ప్రజలు తనను అక్కున చేర్చుకున్నారని, వారిని ఎప్పటికీ మరచిపోనని రేవంత్ అన్నారు. తాను ఎంపీగా ఉన్న సమయంలో మల్కాజ్‌గిరి పరిధిలోని సమస్యలపై పోరాడనన్నారు. కానీ, బీఆర్ఎస్ పెద్దలు కుట్ర చేసి అభివృద్ధికి అడ్డుపడ్డారని ఆరోపించారు. ఇక్కడ సునీతారెడ్డిని గెలిపించుకుంటే కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నందున సమస్యలు పరిష్కారమవుతాయన్నారు. టీఆర్ఎస్‌తో బీజేపీకి రహస్య ఒప్పందం ఉన్నందునే కేసీఆర్ అవినీతి, ఫోన్ ట్యాపింగ్‌పై ఈటల మాట్లాడడం లేదని విమర్శించారు. మోదీ ఇచ్చిన హామీలపై బహిరంగ చర్చకు సిద్ధమా..? ఈటల సిద్ధమైతే మైనంపల్లిని పంపిస్తానని సవాల్ విసిరారు. కోకాపేట్‌లా మల్కాజ్‌గిరిని అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు.

## బెయిలివ్వొద్దు

వాదనలను వినిపించారు. ఢిల్లీ మద్యం కేసుతో కవితకు ఎటువంటి సంబంధం లేదని, కేవలం రాజకీయ దురుద్దేశంతోనే కవితను కేసులో ఇరికించాలని చూస్తున్నారని సింఘ్వీ వాదించారు. ''ఈ కేసులో తొలుత అనుమానితురాలిగా కూడా లేని కవితను, ఉద్దేశ పూర్వకంగా నిందితురాలిగా చేర్చారు. దాదాపు 5, 6 గంటలు విచారణకు హాజరైనా.. ఆమెను ఒక టెర్రరిస్టు, కరుడుగట్టిన నేరస్థులను ట్రీట్ చేసినట్టు దర్యాప్తు సంస్థలు వ్యవహరిస్తున్నాయి. విజయ్ నాయర్ సోషల్ మీడియా కోఆర్డినేట్ చేస్తారనే.. ఆయనతో కవిత భేటీ అయ్యారు. మద్యం కేసులో కవితను ఇరికించిన తీరు అనేక సందేహాలకు తావిస్తోంది. ఈ కేసులో బుచ్చిబాబు నాలుగు స్టేట్‌మెంట్లు ఇచ్చారు. వెంటనే ఆయనకు బెయిల్ వచ్చింది. అదే తరహాలో స్టేట్‌మెంట్ ఇచ్చిన మరో వ్యక్తి మాగుంట రాఘవకు కూడా బెయిల్ దొరికింది. ఆ తర్వాత మాగుంట రాఘవ తండ్రి శ్రీనివాసులుకు ఎన్డీయే అభ్యర్థిగా అవకాశం కల్పించారు. శరత్‌రెడ్డి అప్రూవర్‌గా మారిన తర్వాత బెయిల్ ఇచ్చారు. ఆయన బీజేపీకి పెద్ద ఎత్తున ఎలక్టోరల్ బాండ్లు ఇచ్చారని ఎస్బీఐ నివేదికతో బహిర్గతమైంది. వీళ్ల స్టేట్‌మెంట్ ఆధారంగా కవితను ఈ కేసులో ఇరికించారు. అయినా.. కవిత విచారణకు అన్నివిధాలా సహరిస్తున్నా.. అరెస్టు చేయాల్సిన అవసరం ఏముంది?'' సంఘ్వీ కోర్టుకు వివరించారు. ఈడీ ఆరోపిస్తున్నట్లు కవిత ఎలాంటి ఆధారాలను ధ్వంసం చేయలేదని పేర్కొన్నారు. ''ఆమె వాడిన ఫోన్లను తన సిబ్బందికి ఇచ్చారు. అలాంటి ఫోన్లను వాడేవారెవరైనా ఫార్మట్ చేస్తారు. ఈడీ అడిగిన వెంటనే.. తన వద్ద పనిచేసే వారి నుంచి ఆ ఫోన్లను తీసుకుని, దర్యాప్తు అధికారులకు అందజేశారు'' అని ఆయన పేర్కొన్నారు. ఈడీ తరఫు న్యాయవాది జోహెబ్ హుస్సేన్ అభ్యంతరం వ్యక్తం చేస్తూ.. కవిత విచారణకు సహకరించడం లేదని కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. ''ఈ కేసులో కవితది కీలక పాత్ర. ఉద్దేశ పూర్వకంగానే 10 ఫోన్లలో సమాచారాన్ని డిలీట్ చేశారు. సాక్ష్యాలను ధ్వంసం చేశారు'' అని కోర్టుకు చెప్పారు. న్యాయమూర్తి కల్పించుకుంటూ.. ''సాక్ష్యాలను ధ్వంసం చేశారా? లేదా? అనేది మాత్రమే చెప్పండి. 10 ఫోన్లను ఈడీకి ఇచ్చేముందే ఫార్మట్ చేశారా? లేదా?'' అని ప్రశ్నించారు. దానికి జోహెబ్ హుస్సేన్ స్పందిస్తూ.. ఫోన్లను వేరే వారికి ఇచ్చానని, అందుకే వారు ఫార్మాట్ చేశారని కవిత స్టేట్‌మెంట్ ఇచ్చినట్లు చెప్పారు. 2023లోనే తాము కేస్ ఫైల్‌లో ఈ అంశాన్ని స్పష్టంగా పేర్కొన్నట్లు గుర్తుచేశారు. దీనిపై సింఘ్వీ అభ్యంతరం వ్యక్తం చేస్తూ.. రిజాయిండర్‌లో ఈ అంశంపై స్పష్టమైన వివరాలను కోర్టుకు సమర్పిస్తామని చెప్పారు. తదుపరి వాదనలను కొనసాగించడానికి కొంత సమయం కావాలని కోరారు. సమయం తక్కువగా ఉన్నందున విచారణను మంగళ వారం కొనసాగిస్తామని న్యాయమూర్తి తెలిపారు. కాగా.. తన కుమారుడికి పరీక్షలున్నందున బెయిల్ ఇవ్వాలంటూ కవిత గతంలో పిటిషన్ వేయడగా.. కోర్టు తిరస్కరించిన విషయం తెలిసిందే..! దాంతో ఈడీ కేసులో బెయిల్ కోసం గత నెల 25న.. సీబీఐ కేసులో బెయిల్ కోసం ఈ నెల 15న పిటిషన్లు వేశారు. ఆరోగ్య సమస్యలను కారణంగా చూపారు. మరోవైపు కవితకు విధించిన సీబీఐ కస్టడీ మంగళవారంతో పూర్తికానుంది. దాంతో ఆమెను తిరిగి కోర్టులో హాజరుపరుస్తారు.

## బోగస్ ఓట్లు తొలగింపు

ఫిర్యాదు చేశారు. దీంతో ఎన్నికల సంఘం రంగంలోకి దిగి హైదరాబాద్ జిల్లాలోని అన్ని అసెంబ్లీ నియోజకవర్గాల్లో బోగస్ ఓట్లపై దృష్టి పెట్టి....నకిలీ ఓట్లను తొలగించింది. ఇలా తొలగించిన ఓట్లలో అధిక శాతం మజ్లిస్ ప్రభావిత ప్రాంతాలలోనే ఉండడంతో రాబోయే పార్లమెంట్ ఎన్నికల ఫలితాలు తారుమారు అయ్యే అవకాశం లేకపోలేదని పలువురు అభిప్రాయపడుతున్నారు.

బోగస్ ఓట్లు అత్యధికంగా నాంపల్లి అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలోనే ఉన్నట్టు ఎన్నికల అధికారులు గుర్తించారు. ఈ నియోజకవర్గంలో మొత్తం 21,407 నకిలీ ఓటర్లు ఉండడంతో వారిని జాబితా నుంచి తొలగించారు. తొలగించిన వారిలో 15,963 మంది ఇండ్లు మారగా...... 2,843 మంది ఓటర్లు చనిపోయారు. మరో 2,601 మంది డూప్లికేట్ ఓటర్లను జాబితా నుంచి తొలగించారు. నాంపల్లితో పాటు జూబ్లీహిల్స్ అసెంబ్లీ నియోజకవర్గంలో 21,222 బోగస్ ఓటర్లను ఎన్నికల అధికారులు తొలగించారు. వీటిలో 16,658 మంది షిఫ్ట్ అయిన వారు ఉండగా...... 3,754 మంది బోగోస్ ఓటర్లు, 810 మంది చనిపోయిన వారు ఉన్నారు. ఇక కార్వాన్ అసెంబ్లీ నియోజకవర్గంలో 20,722 మందిని జాబితా నుంచి తొలగించారు. వీరిలో 12,527 మంది ఇండ్లు మారగా..... 487 మంది బోగోస్ ఓటర్లు ఉన్నారు. మరో 350 మంది చనిపోయినట్లు అధికారులు గుర్తించి వారిని జాబితా నుంచి తొలగించారు. ఇవే కాకుండా పాత బస్తి పరిధిలోని చాంద్రాయణగుట్ట, బహదూర్‌పురా పరిధిలో బోగస్ ఓట్లను అధికారులు పెద్ద మొత్తంలో తొలగించడంతో దీని ప్రభావం వచ్చే పార్లమెంట్ ఎన్నికల ఫలితాలపై చూపే అవకాశం ఉంది. సుమారు 15 నెలలుగా జిల్లాలో బోగస్ ఓట్ల తొలగింపునకు ఎన్నికల అధికారులు కఠిన చర్యలు తీసుకుంటున్నారు. గత అసెంబ్లీ ఎన్నికలలో ఓట్లు వేయని వారు, ఇండ్లు మారిన వారు, చనిపోయిన వారిని గుర్తించి వారిని ఓట్ల జాబితా నుంచి తొలగించారు. 2023 జనవరి నుంచి హైదరాబాద్ జిల్లాలోని 15 అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలో 5,41,259 మంది పేర్లను ఓటర్ల జాబితా నుంచి తొలగించారు. వీరిలో 47,140 మంది మరణించారని, 4,39,801 మంది ఇండ్లు మారారని, మరో 54,259 నకిలీ ఓటర్లు ఉన్నారని అధికారులు గుర్తించారు. ఈ ఏడాది జనవరిలో సవరించిన ఓటర్ల జాబితా ప్రకారం.....హైదరాబాద్ జిల్లాలోని అన్నీ సెగ్మెంట్లలో కలిపి సుమారు 45.7 లక్షలకు పైగా ఓటర్లు ఉన్నారు. ఇది గత ఏడాది అసెంబ్లీ ఎన్నికలతో పోల్చితే 33 వేలకు పైగా అధికం. అయితే ఇటీవలే ఎన్నికలు ముగిసిన తర్వాత అధికారులు పోలింగ్ కు హాజరు కాని ఇండ్ల పై స్పెషల్ ఫోకస్ పెట్టారు. హైదరాబాద్ జిల్లాలో ఇండ్లు మారిన వారు, చనిపోయిన వారు మొత్తం 1,09,117 ఓట్లు తొలగించారు. ఇదిలా ఉండగా దేశవ్యాప్తంగా సగటు ఓటర్ల జాబితా నిష్పత్తి 68 శాతంగా ఉంటే హైదరాబాద్ జిల్లాల్లో ఇది 75.3 శాతంగా ఉంది.

ఎవడి పాలయ్యిందిరో తెలంగాణ ఎవడేలుతున్నడురో తెలంగాణ అని పాడిన ఆ గొంతే ఒకప్పుడు ప్రతిపక్ష స్థానంలో నిలిచి నాటి మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ని ఎదిరించిన పాటమ్మ తీరా ఎన్నికలు దగ్గర పడుతున్న నేపథ్యంలో బుద్ధి ఏం తిరిగిందో తెలియదు కానీ దొర పంచన చేరి అభాసు పాలయ్యాడు. ఈ సందర్భంగా కళాకారులకు రాజకీయాలు వర్తిస్తాయ!? అనే విషయాన్ని 'జయభేరి' కౌంటర్ విత్ కడారి శ్రీనివాస్ సమగ్ర రాజకీయ విశ్లేషణ...

# తప్పు జరిగింది.. మన్నించండి...

## మాట మార్చిన ఏపూరి సోమన్న...

✍ జయభేరి, హైదరాబాద్ :

కళాకారులు సామాజిక రాజకీయ విషయాలపై ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా ఉండాలి. కానీ కళాకారులకే రాజకీయకాంక్ష ఏర్పడితే రాజకీయ నాయకులు కళాకారులను వాడుకోవడం పరిపాటైపోయింది. నిజానికి 2014, 2018 ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ప్రతిపక్ష గొంతుకను వినిపించింది ఏపూరి సోమన్న. తన వ్యక్తిగత జీవితం ఎలా ఉన్నా పాట విషయానికి వస్తే ప్రజా గళాన్ని గట్టిగా వినిపించిన గాయకుడిగా రచయితగా మంచి పేరుని సంపాదించుకున్నాడు. కానీ 2024 ఎన్నికల ముందు అక్టోబర్ నెలలో పూర్తిగా దూర పంచన చేరి గట్టిగా మందు తాగి కనీసం బువ్వ తిన రాకుండా కూడా ఉన్న వీడియోలు బయటకు వచ్చి హల్చల్ చేశాయి... ఎన్నికల సమయంలో కేసీఆర్ కు వత్తాసు పడుతూ దొర పంచిన చేరి మళ్లీ అనేక గీతాలను రచించాడు. అప్పటికే బీఆర్ఎస్ పంచన చేరినప్పుడు తెలంగాణ సామాజిక వర్గం పూర్తిగా ఏపూరి సోమనను తప్పు బట్టి నిందలపాలు చేసింది. ఎవరు ఏమనుకున్నా తన ఖజానాని నింపుకోవాలను తన కడుపునింపుకోవాలనో తెలియదు కానీ మొత్తానికి ఏపూరి సోమన్న దొరపంచన చేరి రామన్న అంటూ డిఆర్ఎస్ పార్టీలో అలా వెళ్ళాడు లేదు వెంటనే ప్రజలు మొన్న జరిగిన ఎన్నికల్లో శాసనసభ పోటీల్లో పూర్తిగా దొర బానిస పీడిత పెత్తనం ఇలాంటి ప్రభుత్వాన్ని ఏకపక్షంగా కూలదొలి ప్రతిపక్ష పార్టీలో కూర్చోబెట్టారు తెలంగాణ ప్రజలు. ఇది జీర్ణించుకోలేని ఏపూరి సోమన్న ఎక్కడికి పోయినా శనిని వెంటబెట్టుకున్నట్టే అని అనుకున్నాడో ఏమో తెలియదు కానీ. మొత్తానికి బి ఆర్ ఎస్ పార్టీని వదిలి మళ్లీ సొంతగూటికి వచ్చాను అని మీడియా ముందు తన వాంగ్మూలాన్ని వినిపిస్తున్నాడు.

ఏపూరి సోమన్న నల్లగొండ జిల్లాలో దళిత జాతికి చెందిన గాయకుడు ఇది జగమెరిగిన సత్యం.

కానీ ఆ గాయకుని వెనక ఎన్నో గాయాలు ఉన్న వాటిని సమాజం వేలెత్తి చూపెట్టిన వనకాక జనకక బాగానే కాలాన్ని నెట్టుకొచ్చాడు కానీ వీధి విచిత్రం రాజకీయంగా పతనమే అతనికి ఎదురుపడింది.

తెలంగాణలో షర్మిల పంచన చేరి ఏకంగా తుంగతుర్తి నియోజకవర్గంలో ఎమ్మెల్యే టికెట్లు సంపాదించుకున్నాడు.. దాని వెనక ఆస్తులు కూడా బాగానే సంపాదించాడు అనుకోండి అది వేరే విషయం.

హాలో వైఎస్ షర్మిల పంచన చేరి తుంగతుర్తి ఎమ్మెల్యే టికెట్ను దక్కించుకొని ఉన్నట్టుండి వైయస్ షర్మిల పూర్తిగా తెలంగాణను విడిచి ఆంధ్ర ప్రదేశ్ కాంగ్రెస్ ఇన్చార్జిగా ఎన్నికవ్వడం ఏపూరి సోమన్న కు మింగుడు పడక ఎటు వెళ్లాలో తెలియక పూర్తిగా అయోమయ పరిస్థితిలో ఏర్పడి రాజకీయ అనిచ్ఛితి తన జీవితంలో చొరడబడింది.

ఇక అక్కడి నుంచి ఏపూరి సోమన్న కేసీఆర్ పంచిన చేరిన దగ్గర నుంచి తెలంగాణ సమాజం మొత్తం దుమ్మెత్తి పోసింది. వాటన్నింటినీ తుడుచుకొని దుర పంచన చేరి ఎన్నికల్లో బాగానే పాటలు పాడిన ప్రశ్నించే గొంతు కదా ఎక్కువ కాలం నిలవలేకపోయింది ప్రజలు కూడా కేసీఆర్నే కాదనుకున్నోళ్లు ఏపూరి సోమన్న ఎంత అని తీసిపారేశారు. ఇప్పటికైనా ఏపూరి సోమన్న జాగ్రత్తగా తన రాజకీయ జీవితాన్ని కాపాడుకోవాలని అనుకుంటే ప్రజల మన్ననలను పొందుకోవాలి కానీ కళాకారుడిగా ఎదగాలంటే రాజకీయ తెరువు రావద్దని విశ్లేషకులు హెచ్చరిస్తున్నారు. రాజకీయం అంటే కాకలు తీరిన నేతలే కంగుతినే రోజుల్లో ఇవాళ రాజకీయం నడుస్తుంటే ఆఫ్ట్రాల్ పాటలు పాడుకునేటోడు రాజకీయానికి అర్హుడా అన్న వాదన టిఆర్ఎస్ లో కనిపించిందో ఏమో తెలియదు కానీ తాను వెళ్లిన మూడు రోజులకే పార్టీ పతనమైపోయి ఇవాళ పార్లమెంటు ఎన్నికల తరువాత టిఆర్ఎస్ పార్టీ పూర్తిగా అంతరించిపోతుందన్న ఊహగానాలు ఆకాశాన్ని అంటుతున్నాయి....

ఏపూరి సోమన్న వ్యక్తిగత జీవితంలో పూర్తిగా అపస్థితిలో కనిపించిన డబ్బు సంపాదిని ధ్యేయంగా బాగానే డబ్బు గడించాడో ఏమో ఆయనకే తెలియాలి. కానీ చివరి అంకంలో కేసీఆర్ పంచన చేరడం అతని జీవితాన్ని పూర్తిగా మైనస్ చేసిన విషయం. ఇక రాజకీయ నాయకుడిగా ఎదగక పోగా ఉన్న గాయకుడిగా తన అస్తిత్వాన్ని పోగొట్టుకున్న వాడిగా తెలంగాణ సమాజం ముందర దోషిగా నిలబడ్డాడు. అయితే ఇక్కడ ఒకటి నిజానికి రాజకీయ నాయకులు గత 15లలో కేసీఆర్ పంచిన చేరి అధికారాన్ని చేజిక్కించుకొని పదవులు కూలికి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే తిరిగి కాంగ్రెస్ పార్టీలో పదవుల కోసం వెంపర్లాడుతూ కండువాలు మారుస్తున్న వారిని ప్రజలు ఏమి అనట్లేదు కానీ నేను పార్టీలు మారితే ఎందుకు నాపై ఇంత బురద జల్లుతున్నారు అని వాదన ఏపూరి సోమన్న బలంగా వినిపిస్తున్నాడు.....

ఏపూరి సోమన్న రాజకీయ నాయకులు వేరు మీరు వేరు... ఎందుకంటే మీరు రచించిన పాటలను ప్రజల నోళ్ళల్లో మెదిలి మిమ్మల్ని సెలబ్రిటీగా తయారు చేసింది కేసీఆర్ కాదు తెలంగాణ సమాజం, తెలంగాణ పోరాటం. నిజానికి మిమ్మల్ని అభిమానించే తెలంగాణ సమాజం దళిత జాతిలో పుట్టిన మిమ్మల్ని జాతి రత్నంగా తమ గుండెలపై రాసిన పాటల ద్వారా చిరస్థాయిగా ఏపూరి సోమన్న అంటే ఇది అనుకునేలా ప్రజల ప్రేమించారు. కానీ మీరు చేసిన చారిత్రాత్మకమైన ఆ తప్పటడుగు మీ జీవితంలో చెరగని మచ్చగా ఏర్పడి ఇవాళ కాంగ్రెస్ పార్టీలోకి నేను వస్తున్న ఇది నా సొంత గూటికి వస్తున్న గతంలో 2014, 2018లో నేను కాంగ్రెస్ తరఫున ప్రతిపక్ష గొంతుకుని వినిపించ కాంగ్రెస్ పార్టీ నా సొంత గూడు అని ధీమాగా చెబుతున్న ఏపూరి సోమన్నకు ఎక్కడో ఒకచోట నలగొండ జిల్లా కోమటిరెడ్డి బ్రదర్స్ ఆశీర్వాదం లేకపోతే లేదు అనుకొని కోమటిరెడ్డి బ్రదర్స్ ఆశీర్వాదం దామోదర్ రెడ్డి ఆశీర్వాదం నల్లగొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకుల ఆశీర్వాదం అనే పదాన్ని వాడుతూ వస్తున్నాడు... అంటే ఎప్పటికైనా కాంగ్రెస్ పార్టీ మళ్లీ 10 సంవత్సరాలలో అధికారం ఉంటుంది అని అనుకున్నాడు ఏమో తెలియదు కానీ మళ్ళీ ఏపూరి సోమన్న కాంగ్రెస్ పార్టీలోకి వస్తే కాంగ్రెస్ పార్టీకి మైనస్ పడుతుందా అన్న విషయం కాంగ్రెస్ పార్టీ నాయకులను కలవరపెడుతోందట. పాటను నమ్ముకుని బతికితే చిరకాలం ప్రజల గుండెల్లో నిలిచిపోతారు చరిత్రలో తమకంటూ ఓ పేజీ నిలిపించుకుంటారు. కానీ ఏపూరి సోమన్న తన వ్యక్తిగత జీవితం పక్కన పెడితే రాజకీయ జీవితం గాయకుడిగా పూర్తిగా పదనిసల పర్వం అయిపోయింది.. ఇప్పటికైనా నమ్ముకున్న కాంగ్రెస్ పార్టీని బుద్ధిగా కార్యకర్తగా పనిచేసుకుంటూ గాయకుడిగా ప్రభుత్వాన్ని నిలదీసే వ్యక్తిగా ఉంటే బాగుంటుంది అని ప్రజలనుకుంటున్నారు. మళ్లీ అధికార ప్రభుత్వం పక్షాన చేరి ప్రశ్నించడం ఆపేస్తాడా అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు... అదే జరిగితే ఏపూరి సోమన్న కూడా భజన బ్యాచ్లో పడిపోయాడా అనే వాదన కూడా రేపు బలంగా వినపడబోతోంది...

తెలంగాణ ఉద్యమంలో పాఠం మది ప్రత్యేక స్థానం అలా పాఠం మనం నమ్ముకుని కొంతమందికి అవకాశం రాజకీయంగా వచ్చిన ఇలాంటి వారికి రాజకీయ సన్యాసమే మిగిలిపోతుంది... ఏది ఏమైనా తెలంగాణ ప్రజలు ప్రశ్నించే గొంతుకగా ఉంటేనే ప్రేమిస్తారనేది నగ్న సత్యం... మరి ఏపూరి సోమన్న గాయకుడిగా చలామణి అవుతాడు రాజకీయ నాయకుడిగా ఎదగాలని చూస్తున్న ఆశలు నెరవేరుతాయి కాలమే నిర్ణయిస్తుంది....





✍ కడారి శ్రీనివాస్
కాలమిస్ట్, సీనియర్ జర్నలిస్ట్, కవి, రచయిత
గాయకులు, సామాజిక ఉద్యమకారులు

## అభివృద్ధి నా భాద్యత

జయకుమార్ తదితరులు పాల్గొన్నారు. ఈటల మాట్లాడుతూ.. మీరందరూ వేలమందిని ప్రభావితం చేయగలినవారు. రాజకీయనాయకులు ఎన్నికల ముందు ఇచ్చే హామీలు ఎన్నికల తరువాత మర్చిపోతారని చాలామందికి ఎన్నికల మీద విముఖత వచ్చింది. కానీ మోదీ పదేళ్ళ పాలన చూసి ప్రతి ఒక్కరు స్వచ్ఛందంగా ఓటు వేయడానికి ముందుకు వస్తున్నారు. డబ్బుకు, లిక్కరుకు, ప్రలోభాలకు ప్రజలు ఓటు వేస్తారని నేను నమ్మను. మొదటిసారి గెలవడం సులభం. కానీ రెండవ సారి గెలవాలి అంటే ప్రజల ప్రేమ పొందాలి. మోదీ గారు ఎంత ప్రేమ పొందిఉంటే మూడవసారి కూడా గెలవబోతున్నారు అర్థం చేసుకోండి. 47 లక్షల కోట్ల బడ్జెట్ పెట్టే స్థితికి ఎదిగిన భారతదేశంలో ఇంకా గుడేసెల్లో బ్రతికేవారు ఉన్నారు. ఏదన్నా జబ్బువస్తే డబ్బులు లేక చచ్చిపోయే పరిస్థితి ఇంకా చూస్తున్నాం. దీనిని అడ్రస్ చేయాల్సిన అవసరం ఉంది. ఒన్ నేషన్ టాక్స్ మన్మోహన్ సింగ్ ప్రపోజల్ పెట్టినా ఐదు ఏళ్ళు అమలుచేయలేకపోయారు. మోదీగారు వచ్చాక అమలుచేసి చూపించారు. జీఎస్టీ మొదలు పెట్టిన సంవత్సరం 73 వేలకోట్ల ఆదాయం వస్తే.. ఇప్పుడు జీఎస్టీ ఆదాయం 1.85 కోట్లు. 11 వ ఆర్థిక వ్యవస్థగా ఉన్న భారతదేశం మోదీగారి హయాంలో 5 వ ఆర్థిక వ్యవస్థగా ఎదిగింది. 3 వ స్థానంకి తీసుకురావడం మోదీగారి లక్ష్యం. పొలిటికల్ లీడర్ కి కూడా మెరిట్ ఉండాలి. పేదల బాధలు అర్థంచేసుకొనే మెరిట్ ఉండాలి. సమస్త సంపద పేదలకు అందాలనే లక్ష్యంతో మోదిగారు పనిచేస్తున్నారు. దేశంలో నాలుగుకోట్ల ఇళ్ళుకట్టిస్తే ఇక్కడ సీఎం కేసీఆర్.. మోడీ ఏంది గీడి ఏంది అని.. కేంద్రం ఇచ్చిన 2.53 లక్షల ఇళ్ళలో కట్టిన అనిచెప్పేది 1.75 లక్షలు కానీ పంచింది మాత్రం కేవలం 30 వేలు. అహంకారంతో భాద్యత మర్చిపోయి పేదలకోసం పనిచేయాలి అనే సోయి లేకుండా ఇళ్లు ఇవ్వలేదు. కట్టిన ఇల్లు పంచలేనంత బలహీనంగా ఉన్నారు. చంద్రమండలం మీద అడుగుపెడుతున్న యుగంలో ఊర్లలో టాయిలెట్స్ లేవు. మోదీగారు స్వచ్ఛభారత్ పేరుతో 12 కోట్ల టాయిలెట్స్ కట్టించి ఆడబిడ్డల ఆత్మగౌరవం కాపాడారు.

మోదీ హయాంలో స్కాములు లేవు. 50 కోట్లమందికి జనధన్ అకౌంట్లు ఓపెన్ చేసి డిజిటల్ ట్రాంజాక్షన్ ను అమలుచేసే స్థాయికి తీసుకువచ్చారు. దేశంలో విప్లవాత్మకమైన మార్పులు తీసుకువచ్చారు. ఒకప్పుడు వీసా రిజెక్ట్ చేసిన అమెరికా ఇప్పుడు మోడీ గారికి రెడ్ కార్పెట్ పరుస్తున్నారు. భరతజాతి ఆత్మగౌరవం పెరిగింది. 73 ఏళ్ళ మోదీ గారికి ఒక్కనాడు జ్వరం వచ్చింది అని పడుకోలేదు. కమిట్మెంట్ ఉన్న లీడర్. దేశానికే స్ఫూర్తి. ఎలక్షన్ ఓరియెంటెడ్ ప్రోగ్రామ్ తప్ప.. పీపుల్ ఓరియెంటెడ్ ప్రోగ్రామ్స్.. గురించి రేవంత్ రెడ్డి అలోచన చెయ్యలేదు. నాలుకకు నరం లేకుండా హామీలు ఇచ్చారు.

ఆగస్ట్ లో రుణమాఫీ అమలు చేస్తా అని రేవంత్ చెప్తున్నాడు. ఈ రాష్ట్ర ఆర్థిక పరిస్థితి తెలుసినవాడిగా ఎలా నమ్మాలో అర్థం కావడం లేదు. లిక్కర్ అమ్మి వచ్చే ఆదాయం పాజిటివ్ ఆదాయం కాదు. పెరిగిన పెన్షన్ వల్ల 44 లక్షల మందికి : 23 వేల కోట్లు. 2500 రూపాయల చొప్పున కోటిన్నరమందికి 40 వేల కోట్లు అవుతుంది. ఇచ్చిన హామీలు లక్ష కోట్లు అవుతుంది. వీటిమీద మీలాంటి వారు చర్చ పెట్టాలి. నిధులు సవ్యంగా ఖర్చు కావాలి అంటే విజన్ ఉన్న నాయకుడు కావాలి. అందుకు మీలాంటి మేధావులు ఇన్వాల్వ్ కావాలి అని కోరుతున్న. ఊరికే దండం పెట్టె కల్చర్ ఉన్నవాణ్ణి కాదు. సేవచేసే వాడిని. ఇందిరాపార్క్ దగ్గర వేసిన ప్రతి టెంట్ కింద నా గొంతుక వినిపించినవాన్ని. ఎవరు సేవకులు ఎవరు రియల్ ఎస్టేట్ వ్యాపారులు అనేది తెలుసుకొని ఓటు వేయించండి. బాజప్తా మోడీ దగ్గరికి వెళ్లి పనులు చేయించే సత్తా ఉన్న వాడిని. మల్కాజిగిరి అభివృద్ధి నా భాద్యత.

## తొలి సీటు గెలిచేసిన బీజేపీ..

నామినేషన్ వేశారు. వారిలో ఒకరు బీజేపీ అభ్యర్థి ముకేశ్ దలాల్. కాగా.. నామినేషన్ పేపర్లలో ఫోర్జరీ సంతకాలు పెట్టించారంటూ.. కాంగ్రెస్ అభ్యర్థి నీలేశ్ కుంభాని అఫిడవిట్‌ని రిటర్నింగ్ ఆఫీసర్ తిరస్కరించారు. ఫలితంగా.. ముకేశ్ దలాల్‌తో పాటు 8మంది అభ్యర్థులు మిగిలారు. వీరిలో ఏడుగురు స్వతంత్ర అభ్యర్థులే. కాగా.. సూరత్ నియోజకవర్గంలో నామినేషన్ల ఉపసంహరణ గడువు సోమవారంతో ముగిసింది. బీజేపీ ముకేశ్ దలాల్ మినహా.. 8మంది తమ నామినేషన్లను ఉపసంహరించుకున్నారు. ఫలితంగా.. ఎలాంటి పోటీ లేకుండానే.. గుజరాత్ సూరత్ నియోజకవర్గం నుంచి గెలుపొందారు.. బీజేపీ అభ్యర్థి ముకేశ్ దలాల్. ఈ విషయాన్ని.. గుజరాత్ బీజేపీ చీఫ్ సీఆర్ పాటిల్ తెలిపారు.

"ప్రధానమంత్రికి.. గుజరాత్ తొలి కమలాన్ని అందించింది. ఏకగ్రీవంగా గెలుపొందిన సూరత్ లోక్‌సభ అభ్యర్థి ముకేశ్ దలాల్‌కు నా అభినందనలు," అని ఎక్స్‌లో పోస్ట్ చేశారు పాటిల్. నిలేశ్ స్థానంలో కాంగ్రెస్ దింపిన మరో అభ్యర్థి సురేశ్ పద్సాల నామినేషన్ కూడా ఇన్‌వాలిడ్ అని ధ్రువీకరించారు అధికారులు. అలా.. బీజేపీ అభ్యర్థి ముకేశ్ దలాల్.. ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. "కాంగ్రెస్ అభ్యర్థులు దాఖలు చేసిన నామినేషన్లు సహజంగా, జెన్యూన్‌గా లేవు. తాము సంతకాలు చేయలేదని.. అభ్యర్థుల పేర్లను ప్రతిపాదించిన వారు చెప్పారు. ఫామ్‌లను తాము సంతకం చేయలేదని తేల్చిచెప్పారు," అని రిటర్నింగ్ ఆఫీసర్ పేర్కొన్నారు. ఈ విషయంపై కాంగ్రెస్ పార్టీ ఆందోళన వ్యక్తం చేసింది. ప్రజాస్వామ్యం ప్రమాదంలో పడిందని పేర్కొంది. ఈ విషయంపై హైకోర్టు లేదా సుప్రీంకోర్టుకు వెళతామని స్పష్టం చేసింది. "మన ఎన్నికలు, మన ప్రజాస్వామ్యం, బాబాసాహెబ్ అంబేద్కర్ రాజ్యగం.. అన్ని ప్రమాదంలో పడ్డాయి. మన జీవితంలోనే అతి ముఖ్యమైన ఎన్నికలు ఇవి," అని కాంగ్రెస్ నేత జైరామ్ రమేశ్ తెలిపారు. ఏదైనా గుర్తింపు పొందిన పార్టీ నుంచి ఎన్నికల బరిలో దిగుతుంటే.. సంబంధిత నియోకవర్గం నుంచి కనీసం ఒక్క ఓటరు సంతకమైనా ఉండాలి. స్వతంత్ర లేదా గుర్తింపు లేని పార్టీ నుంచి బరిలో దిగితే.. సంబంధిత నియోజకవర్గం నుంచి కనీసం 10 మంది ఓటర్ల సంతకాలైనా ఉండాలి.

# ప్రతి ఒక్కరు గడపగడప ప్రచారంలో పాల్గొనాలి

- ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి.. ఎన్నికల ఇంచార్జి జహంగీర్ పాషా...

**జయభేరి, కాప్రా :**

డా. ఏఎస్ రావు నగర్ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ నాయకులతో మల్కాజ్గిరి పార్లమెంట్ నియోజకవర్గం అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి గెలుపు కోసం మార్కండేయ నగర్ పద్మశాలి భవన్ లో ఏర్పాటు చేసిన పార్లమెంట్ ఎన్నికల సన్నాహక సమావేశానికి ముఖ్యఅతిథిగా విచ్చేసి పార్టీ శ్రేణులకు దిశా నిర్దేశం చేసిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, ఎన్నికల ఇంచార్జి జహంగీర్ పాషా, సోమ శేఖర్ రెడ్డి, కార్పొరేటర్ సింగిరెడ్డి శిరీష సోమ శేఖర్ రెడ్డి, మాజీ కార్పొరేటర్ కొత్త రామారావు డివిజన్ అధ్యక్షులు కాసం మహిపాల్ రెడ్డి. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. నా కోసం కష్టపడి ప్రతి గడప తిరుగుతూ మీరే ఒక అభ్యర్థిగా అనుకొని ప్రచారంలో పాల్గొని నా విజయానికి కృషి చేసిన మీ అందరికీ పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేస్తూ మరి అదే విధంగా మన ఉప్పల్ నివాసి మన పార్టీ అధినేత మాజీ ముఖ్యమంత్రివర్యులు కల్వకుంట్ల చంద్రశేఖర రావు ఆశీర్వాదంతో మల్కాజ్గిరి పార్లమెంటు నియోజకవర్గం ఎంపీ అభ్యర్థిగా రాగిడి లక్ష్మారెడ్డిని ఎంచుకోవడం జరిగింది. నా గెలుపుకు ఏ విధంగా అయితే కష్టపడి పని చేస్తారో అదే విధంగా మరి మన రాగిడి లక్ష్మారెడ్డి కోసం కూడా పనిచేసి భారీ మెజారిటీతో గెలిపించాలని పార్టీ శ్రేణులను కోరారు. ఈ సందర్భంగా ఎన్నికల ఇంచార్జ్ జహంగీర్ పాషా గారు మాట్లాడుతూ.. ప్రాంతేతరులు మన మల్కాజ్గిరి నియోజకవర్గంలో బరిలో ఉన్నారని మన ప్రాంత వ్యక్తిని మనం గెలిపించుకోవాలని దానికి తగిన విధంగా కార్యాచరణ ప్రణాళిక బద్ధంగా కృషి చేయాలని ప్రతి ఒక్కరు గడపగడప సందర్శిస్తూ ప్రచారంలో పాల్గొనాలని అలాగే గత ప్రభుత్వ సంక్షేమ పథకాలు మన గెలుపుకు సహాయపడతాయని అన్నారు. ఈ సందర్భంగా సోమ శేఖర్ రెడ్డి ఎన్నికల సమయంలో కాంగ్రెస్ నాయకులు ఇచ్చిన హామీలు ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఆరు గ్యారంటీలను అమలుకు నోచుకోలేదని కాలయాపన చేస్తూ సమయం గడుపుతున్నారని, గత ప్రభుత్వ సంక్షేమ పథకాలు పూర్తిగా నిలిపివేయబడ్డాయని గుర్తుచేశారు. బీఆర్ఎస్ పార్టీ ఉద్యమ సమయం నుండి గత 20 ఏళ్లుగా ఎంతో పటిష్టమైన పార్టీ నిర్మాణాన్ని ఏర్పాటు చేసుకుందని పార్టీ కోసం కష్టపడి పనిచేసి నిస్వార్థంగా సేవలందించే గొప్ప నాయకత్వం బీఆర్ఎస్ పార్టీలో ఉందని అన్నారు. నాయకులు కార్యకర్తలు ఉత్సాహంగా ఎన్నికల ప్రచారంలో పాల్గొనాలని పార్టీ శ్రేణులకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి కుమార స్వామి, బేతాళ బాలరాజు, మనెమ్మ, లక్ష్మి నారాయణ పటేల్, మురళి పంతులు, శిరీష రెడ్డి, రహీమ్ తదితరులు పాల్గొన్నారు.







## మీ సేవలు మరువలేనివి

- పోచారం మున్సిపల్ చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి

**జయభేరి, ఘట్కేసర్ :**

పోచారం మున్సిపల్ పరిధిలోని అన్నోజిగూడ శివాస్ ఫంక్షన్ హాల్ లో జిల్లా పరిషత్ హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు గౌరీ శంకర్ పదవీ విరమణ సన్మాన కార్యక్రమంలో పాల్గొన్న పోచారం మున్సిపల్ చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి. సోమవారం పోచారం మున్సిపల్ పరిధిలోని అన్నోజిగూడ శివస్ ఫంక్షన్ లో జిల్లా పరిషత్ హై స్కూల్ హెడ్ మాస్టర్ పదవి విరమణ కార్యక్రమంలో పాల్గొని శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ మాట్లాడుతూ.. గౌరీ శంకర్ సేవలు మరువలేను అని ఆయన పదవి విరమణ చేయడం చాలా బాధాకరంగా ఉందని అన్నారు. ఆయనతో ఉన్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమం చైర్మన్ తో పాటు వైస్ చైర్మన్ రెడ్యానాయక్ కౌన్సిలర్లు, బెజ్జంకి హరిప్రసాద్, సురివి రవీందర్, పోచారం మున్సిపల్ భారత్ రాష్ట్ర సమితి పార్టీ ప్రధాన కార్యదర్శి నల్లవెల్లి శేఖర్ ముదిరాజ్, నాయకులుమోటు పల్లి శ్రీనివాస్, జితేందర్ నాయక్ కేయం రెడ్డి, అక్రమ్ ఆలి, రాజేశ్వర్ రెడ్డి, శ్రీనివాస్, రంజిత్ నాయక్, నల్ల వెల్లి మురళి, లక్ష్మణ్ యాదవ్ తిలక్ నాయక్, బల గోని శ్రీధర్ గౌడ్, శ్రీనివాస్ యాదవ్, వేంకటేశ్వర్లు, ఉపాధ్యాలు, విద్యార్థిని విద్యార్థులు తదితరాలు పాల్గోన్నారు.

## రాగిడి లక్ష్మారెడ్డి ని భారీ మెజారిటీతో గెలిపిస్తాం

- కార్పొరేటర్ బన్నాల గీతా ప్రవీణ్



**జయభేరి, ఉప్పల్ :**

చిల్కానగర్ డివిజన్లోని మండే మార్కెట్లో రాగిడి రజని, కార్పొరేటర్ బన్నల గీతా ప్రవీణ్ ముదిరాజ్ ఆధ్వర్యంలో మేడ్చల్ మల్కాజ్గిరి పార్లమెంట అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డికి కారు గుర్తుపై ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని బిఆర్ఎస్ పార్టీ కుటుంబ సభ్యులతో కలిసి మార్కెట్కు వచ్చిన స్థానికులకు పాంప్లెట్ ఇస్తూ ఓటు అభ్యర్థన చేయడం జరిగింది. కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు బన్నల ప్రవీణ్ ముదిరాజ్, డివిజన్ అధ్యక్షులు పల్లె నర్సింగ్ రావు, ఎదుల కొండల రెడ్డి, ప్రధాన కార్యదర్శి కోకుండా జగన్, బాణాల నారాయణరెడ్డి, పండ్ల కిషన్, రామానుజం, అశోక్ చారి, మహమూద్, అనీఫ్ గౌస్, ఫరూక్, బ్యాంటి, సంతోష్, కుమార్, నారాయణ, సుభద్ర, ఆండాలు, సత్యవతి, లక్ష్మి, శైనాజ్, ఉమా, మొదలగు వారు పాల్గొన్నారు.

## పిల్లలు కాదు చిచ్చర పిడుగులు


- అమ్మాయిల భద్రత మనందరి బాధ్యత
- అమ్మాయిలు దృడంగా ఉండటానికి కుంగ్ ఫు అవసరం
- మార్షల్ ఆర్ట్స్ లో ఆరితేరుతున్న చిన్నారులు



**జయభేరి, షాద్ నగర్:**

ప్రస్తుత పరిస్థితులలో అమ్మాయిల భద్రత గురించి ఆలోచిస్తే చాలామంది అమ్మాయిలు తల్లిదండ్రులలో ఒకరకమైన భయందోళనకు గురైతున్నారు. కానీ అమ్మాయిల భద్రత కోసం సంక్షేమం కోసం ప్రతి ఒక్కరు బాధ్యత తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని చెప్పకనే చెప్పవచ్చు. అమ్మాయిలు భయం లేకుండా భద్రంగా ఉండటమే కాదు దృడంగా ఉండాలంటే ఈరోజుల్లో కచ్చితంగా కుంగ్ ఫు కరాటే ,మార్షల్ ఆర్ట్స్ అనేవి నేర్పించాల్సిన అత్యవసరం ఉంది. చిన్నప్పటి నుండి అమ్మాయిలకు కుంగ్ ఫు లాంటి వాటిలో నైపుణ్యం ఇప్పిస్తే భయం లేకుండా భద్రంగా ఉంటారని మార్షల్ ఆర్ట్స్ కోచ్ లు బాల్ రాజ్, అహ్మద్ ఖాన్ లు చెబుతున్నారు. మరి ప్రతి ఒక్కరు సెలవులలో ప్రావీణ్యం అయ్యేలా చేయాలని కోరుతున్నారు.

## దేశంలో నెంబర్ వన్ గా నిలిపింది కేసీఆర్




**జయభేరి, కొండమల్లెపల్లి :**

కొండమల్లెపల్లి, పెద్ద అడిశర్లపల్లిలో బిఆర్ఎస్ పార్టీ ఎంపీ అభ్యర్థి కంచర్ల కృష్ణారెడ్డి రోడ్ షో.. కొండమల్లేపల్లి పీఏ పెల్లి లోఎంపీ అభ్యర్థి కంచర్ల కృష్ణారెడ్డికి మద్దతుగా రాజ్యసభ సభ్యులు బడుగుల లింగ యాదవ్, మాజీ ఎమ్మెల్యేలు రవీంద్ర కుమార్, భూపాల్ రెడ్డి ప్రచారం నిర్వహించినారు. కార్యక్రమంలో బడుగుల లింగయ్య యాదవ్ మాట్లాడుతూ.. రేవంత్ మాటలు ముఖ్యమంత్రి స్థాయికి తగ్గట్టుగా లేవు.. ఒక ఆడబిడ్డ అయిన డీకే అరుణను పండబెట్టి తొక్కుతానన్న రేవంత్ వ్యాఖ్యలు ముఖ్యమంత్రి స్థాయికి తగ్గవేనా? తెలంగాణ ప్రజల కోసం కొట్లాడేది కేసీఆర్ రాష్ట్రాన్ని దేశంలో నెంబర్ వన్ గా నిలిపింది కేసీఆర్. నాగార్జునసాగర్ టెయిల్ పాండ్ నుంచి ఆంధ్ర నీళ్లు తరలించుకుపోతున్నా పట్టించుకోకుండా కళ్ళు మూసుకుని కూర్చున్న మంత్రి ఉత్తమ్ చేతకాని హామీలు ఇచ్చి కాంగ్రెస్ పార్టీ రాష్ట్రం లో అధికారంలోకి వచ్చింది... కాంగ్రెస్ ప్రభుత్వ హామీలు అమలు చేసేలా ప్రభుత్వాన్ని మెడలు వంచేది కేసీఆర్, బి ఆర్ ఎస్ మాత్రమే.. ఎన్నికల్లో ఇచ్చిన ఏ హామీ కూడా కాంగ్రెస్ నెరవేర్చలేదు... అందుకే బిఆర్ఎస్ అభ్యర్థి కి ఓటు వేసి ఎంపీ అభ్యర్థి కంచర్ల కృష్ణారెడ్డి ని గెలిపించండి.



## మారుమూల గ్రామాలకు బిఎస్ఎంఎల్ ద్వారా 4జీ మొబైల్ సేవలు

**జయభేరి, డిండి :**

తెలంగాణలోని BSNL మొట్టమొదటి 4G స్యాచురేషన్ టవర్ ను డిండి మండలం సింగరాజు పల్లి గ్రామంలో తెలంగాణ BSNL చీఫ్ జనరల్ మేనేజర్ శ్రీ P G నిర్మల్ ప్రారంభించారు. ఈ సందర్భంగా సిజిఎం మాట్లాడుతూ.. ఇప్పటివరకు ఈ గ్రామంలో 4జి మొబైల్ కవరేజ్ లేదని, డిపార్ట్మెంట్ ఆఫ్ టెలికమ్యూనికేషన్స్ వారి 4G సాచురేషన్ ప్రాజెక్ట్ కింద ఈ BTS ప్రారంభించడం జరిగిందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో శ్రీ మురళి పి జి ఎం, శ్రీ వెంకటేశం జిఎం మాట్లాడుతూ.. రాష్ట్రంలోని అన్ని 2G/3G టవర్లను త్వరలో 4G టవర్లుగా ఆధునికీకరించనున్నట్లు ప్రకటించారు. రవి ప్రసాద్ DGM BSNL నల్గొండ మాట్లాడుతూ.. గ్రామస్తుల సహకారాన్ని కొనియాడారు. కార్యక్రమంలో దేవరకొండ RDO శ్రీ రాములు బొందాడ ఇంజనీరింగ్ లిమిటెడ్ కంపెనీ సౌత్ COO శ్రీ సూర్య మూర్తి, ఇతర BSNL, TSSPDCL, పోలీసు అధికారులు, T ఫైబర్, TCS ప్రతినిధులు, గ్రామస్తులు విశేషంగా పాల్గొని విజయవంతం చేశారు.

## అక్రమంగా రవాణా చేస్తున్న పత్తి విత్తనాలను పట్టుకున్న పోలీసులు

- ఇద్దరు అరెస్ట్, 19 లక్షల విలువైన నిషేధిత పత్తి విత్తనాలు సీజ్.. మేడ్చల్ జిల్లా శామీర్ పేట్ లో ఘటన

**జయభేరి, ఏప్రిల్ 22 :**

మేడ్చల్ జిల్లా శామీర్ పేట్ రాజీవ్ రహదారిపై అక్రమంగా రవాణా చేస్తున్న పత్తి విత్తనాలను పట్టుకుని సీజ్ చేశారు ఎస్వోటి, శామీర్ పేట్ పోలీసులు. సుమారు 19 లక్షల విలువైన 1200 ల కిలోల నిషేధిత బిజీ 3 HT పత్తి విత్తనాలను పట్టుకున్నారు పోలీసులు.. బోలేర వాహనం లో ఉల్లిపాయల సంచులతో పాటు ఈ నిషేధిత పత్తి విత్తనాలు తరలిస్తుండగా పోలీసులు పట్టుకున్నారు. అనంతరం శ్రీకాంత్, నవీన్ కుమార్ అనే ఇద్దరు వ్యక్తులను అరెస్ట్ చేసి, బొలెరో వాహనం తో పాటు 2 సెల్ ఫోన్ల ను సీజ్ చేశారు. వీరిద్దరిపై గతంలో కూడా నకిలీ పత్తి విత్తనాల అక్రమ రవాణా కేసులున్నట్లు పోలీసులు వెల్లడించారు.

## మన ఓటు - మన ఆయుధం

**జయభేరి, హైదరాబాద్ :**

ప్రపంచ గతిని మార్చగల శక్తి ఉన్న అస్త్రం "ఓటు". ఒక వ్యక్తి అస్తిత్వాన్ని గుర్తించి, వ్యవస్థ మార్పుకి నాంది పలికేది "ఓటు". ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం తమవంతు కర్తవ్యంతో ఉన్నతమైన నాయకుల్ని ఎన్నుకొనే విధానం. పురుషులతోపాటు మహిళలకు సమనహక్కు కల్పించిన మహిళల పక్షపాతి. ఆయన రాసిన రాజ్యాంగం వల్ల నేడు మహిళలు చదువుకుని, ఉద్యోగాలు చేస్తున్నారు, రాజకీయాల్లో ఉంటున్నారు.. కార్మికులకు ఉద్యోగులకు 8గంటల పని హక్కు కల్పించిన కార్మిక పక్షపాతి. భారతీయులందరికి 18 సంవత్సరాల వయస్సుకే ఓటుహక్కును కల్పించిన దేశ పౌరుల వేగుచుక్క ప్రజాస్వామ్యం అని గొప్పలు చెప్పుకునే యువత నీకు ఓటు హక్కు ఇచ్చింది అంబేద్కర్ గారు..బాలకార్మిక వ్యవస్థ నిర్మూలనకోసం 5 సంవత్సరాల నుండి 14 సంవత్సరాల లోపల ఉన్నపిల్లలకు ఉచిత విద్యా హక్కు కల్పించిన భారత దేశ చిన్నారుల ఆణిముత్యం అంబేద్కర్. బానిస బ్రతుకులు బ్రతుకుతున్న అంటారనివాళ్ళ విముక్తి కోసం ఎస్సీఎస్టీబిసి లకు రిజర్వేషన్లు కల్పించి ఆరాధ్యుడు అంబేద్కర్.

ఎస్సీ ఎస్టీ లకు చట్టసభల్లో రిజర్వేషన్లు కలిపించిన గొప్ప వ్యక్తి దేశంలో రిజర్వ్ బ్యాంకు ద్వార ప్రతి ఒక్క భారతీయుడికి ఆర్థిక హక్కుల తో పాటు ఇంకా ఎన్నో హక్కులను ప్రసాదించిన మహనీయుడు అంబేద్కర్. అన్నిటికంటే గొప్ప సంగతి దేశం గర్వపడే విషయం అంబేద్కర్ భారతీయులందరికి గొప్ప రాజ్యాంగాన్ని రచించిన మహా జ్ఞాని. రాజ్యాంగం ద్వారా హక్కులు పొందిన ప్రతి ఒక్కరికీ నాయకుడు అంబేద్కర్.

అంబేద్కర్ ఈ దేశంలో కొందరి వాడు కాదు అందరివాడు, దేశ ప్రజలందరి ఆశ దీపం అంబేద్కర్.ఓటు రాజ్యాంగం కల్పించిన హక్కు. ఓటు వేయండి ప్రజాస్వామ్యాన్ని కాపాడండి.. ఓటు హక్కును నైతికంగా వినియోగించుకోవడమే భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ గారికి నిజమైన గౌరవం అవుతుంది" మనం డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ యొక్క తత్వశాస్త్రం, భావజాలాన్ని వాస్తవికంగా అనువదించాలనుకుంటే, ఓటు హక్కును నైతికంగా మరియు న్యాయంగా వినియోగించుకోవడం మన ప్రధాన కర్తవ్యం ఓటు హక్కును వినియోగించుకోవడం ద్వారా మన రాజ్యాంగ హక్కులను పరిరక్షించుకోవడంతోపాటు దేశ ప్రగతికి భరోసా ఇవ్వగలం. ఓటును వినియోగించడం దేశ పౌరసత్వానికి చాలా అవసరమని, చారిత్రాత్మకంగా అణగారిన వర్గాలకు ఓటు రాజకీయ విద్యగా ఉపయోగపడుతుందని అంబేద్కర్ భావించేవారు. ప్రజాస్వామ్య పౌరసత్వం యొక్క అత్యంత ప్రాథమిక అంశాలలో ఒకటిగా ఓటు హక్కు ఉంది అని తెలిపారు.

ప్రజాస్వామ్యం ప్రజల కోసం ఏర్పడిన ప్రజా యంత్రాంగం ప్రజాస్వామ్యం మనగలిగే ప్రజలు హాయిగా స్వేచ్ఛగా జీవించగలుగుతారు. భావవ్యక్తీకరణకు ప్రజలకు లభించిన వరం ప్రజాస్వామ్యం ప్రజలకు గొంతు ఇచ్చింది అరాచకాలపై పోరాడే హక్కు ఇస్తుంది ఇప్పటికీ పలు దేశాల్లో సౌదీ అరేబియా, వాటికన్ సిటీ మయన్మార్ లో ప్రజాస్వామ్యం ఏర్పడలేదు మరికొన్ని మత చాందస వాద దేశాల్లో ప్రజాస్వామ్యం మున్నా పరమతసహనం సున్నా ప్రజాస్వామ్యం లేని ప్రజల జీవితం దుర్భరం ప్రజాస్వామ్యాన్ని గౌరవించాలి ఓటు హక్కును నమ్ముకోవాలి అమ్ము కోకూడదు ప్రజాస్వామ్య సమాజంలో స్వేచ్ఛగా జీవించాలి. ప్రజల చేత ప్రజల కొరకు ప్రజలే ఎన్నుకొనే చట్టబద్ధమైన విధానాన్ని ప్రజాస్వామ్యంగా అమెరికా మాజీ అధ్యక్షుడు అబ్రహం లింకన్ నిర్వచించారు. ప్రజలు కనికరించి ఓటు వేస్తే పాలకులు అయ్యే రోజులు వచ్చాయి.. పటిష్టమైన ప్రజాస్వామ్యం ప్రజల ఆకాంక్షలకు ప్రతిరూపం, ప్రజాస్వామ్య పునాదులు బలంగా లేని దేశాల్లో ప్రజాస్వామ్యం అనేది నేతిబీరకాయ చందంలా నిరుపయోగమే. ఏ దేశంలోనైనా ప్రజాస్వామ్యం మనుగడ సాగించాలంటే ఆయా దేశాల ప్రజలు చైతన్యవంతులై విద్యావంతులై ప్రజాస్వామ్య స్ఫూర్తి కలిగి ఉండాలి.

అంబేద్కర్ కల్పించిన ఆయుధం ఓటు.. ప్రజాస్వామ్యాన్ని నిలబెట్టి ప్రజలకు సుపరిపాలన అందించటంలో అత్యంత కీలకం కానీ ఓటు నోటుకు బానిసయ్యి ప్రజలను బానిసత్వంలోకి తీసుకెళ్లే పరిస్థితి గురించి ఆలోచించి ఓటు వేసి మెరుగైన సమాజాన్ని నిర్మిద్దాం భావి తరాలకు బంగారు బాట వేద్దాం.




**భారత రాజ్యాంగం కల్పించిన ప్రాథమిక హక్కుల్లో ఒకటైన ఓటు హక్కు. ఏ ప్రజాస్వామ్య దేశంలోనైనా ప్రజలే నిర్ణేతలు వారి మనోభావాలను ప్రకటించేందుకు ప్రజల చేతిలో ఉన్న ఏకైక పదునైన ఆయుధం ఓటు. భారత రాజ్యాంగం మనకు కల్పించిన ఓటు హక్కు. నీతి, నిజాయితీ, నమ్మకం, భాధ్యత ఉన్న వ్యక్తిని గెలిపించి చట్ట సభల్లోకి పంపిస్తే, ప్రాంతాన్ని అభివృద్ధి చేయడం కోసం, మౌళిక వసతులు కల్పించడం కోసం, ప్రజా సమస్యల పరిష్కారం కోసం, నీతిగా నిజాయితీగా నమ్మకంతో భాధ్యతగా పని చేస్తారని, ఆనాడు పెద్దలు డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ ఓటు హక్కును భారత రాజ్యాంగంలో పొందుపరిచారు. అదే "మన చేతిలో ఉన్న బ్రహ్మ అస్త్రం ఓటు హక్కు "కాని ఈనాడు రాజకీయ నాయకుల స్వార్థ ప్రయోజనాల కోసం ,ప్రజలను తప్పు దారి పట్టించి,ప్రలోభాలకు గురి చేస్తు, మన హక్కును భ్రష్టు పట్టిస్తున్నారు. ఓటరు మహాశయులారా అలాంటి వారిని తరిమి కొట్టి నికార్సైన నాయకుని ఎన్నుకొని అభివృద్ధికి పాటు పడండి.**



వ్యాసకర్త: ఆలేటి రమేష్
99487 98982


ప్రభాత జయభేరి

# హైదరాబాద్ ను అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తాం

- సీఎం రేవంత్ రెడ్డి ఒక విజన్ ఉన్న నాయకుడు - మంత్రి శ్రీధర్ బాబు

**జయభేరి, ఏప్రిల్ 22 :**

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హైదరాబాద్ నగరాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తారని ఆశిస్తున్నట్లు ఉమ్మడి రంగారెడ్డి జిల్లా ఇన్ చార్జ్ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు తెలిపారు. ఐదేళ్ల కిందట సిఎం రేవంత్ రెడ్డిని మల్కాజ్ గిరి ప్రజలు ఆశీర్వదించి ప్రతిపక్ష నేతగా నిలబెడితే నేడు రాష్ట్ర ముఖ్యమంత్రిగా ఆరు గ్యారంటీలను అమలు చేస్తున్నారన్నారు. సోమవారం మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా అంతాయిపల్లిలో ఏర్పాటు చేసిన కాంగ్రెస్ జనజాతర బహిరంగ సభలో మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడారు. హైద్రాబాద్, ఉమ్మడి రంంగారెడ్డి పేద ప్రజలకు గత ప్రభుత్వం తెల్లరేషన్ కార్డులను పంపిణి చేయలేదని, కానీ కాంగ్రెస్ ప్రభుత్వం అర్హులైన పేదలందరికి తెల్ల రేషన్ కార్డులు అందిస్తుందన్నారు. ఇక బిజెపి అభ్యర్థి ఈటెల రాజేందర్ మంత్రిగా ఉన్నప్పుడు ప్రజలకు రేషన్ కార్డులు ఇవ్వకపోగా ఆరోగ్యశ్రీని నీరుగార్చారని ఆయన ఆరోపించారు. అనంతరం ఏఐసిసి కార్యదర్శి, మాజీ ఎంపి మధుయాష్కి మాట్లాడుతూ ఎల్బీ నగర్ లో 118 జీవో ప్రజలను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తుందని, దీనిపై ప్రభుత్వం దృష్టి పెట్టాలని కోరారు. ఇక మేడ్చల్ అసెంబ్లీ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్ మాట్లాడుతూ జవహార్ నగర్ లో డంపింగ్ యార్డుతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారని, దీన్ని పరిష్కరించే బాధ్యతను సిఎం రేవంత్ రెడ్డి తీసుకోవాలని కోరారు. ప్రభుత్వ భూమి, గ్రామకంతం భూముల్లో ఇళ్లు నిర్మించుకున్న అర్హులైన నిరుపేదలకు పట్టాలు ఇవ్వాలని సీఎం దృష్టికి తెచ్చారు. మల్కాజ్ గిరి పార్లమెంట్ అభ్యర్థి సునీత మహేందర్ రెడ్డి సైతం పలు సమస్యలను సిఎం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించాలని కోరారు. జడ్పి చైర్మన్ గా తాను చేసిన సేవలను దృష్టిలో పెట్టుకుని కాంగ్రెస్ ఎంపిగా గెలిపించాలని మల్కాజిగిరి నియోజకవర్గ ప్రజలను ఆమె కోరారు. ఈ సభకు కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు సింగిరెడ్డి హారివర్ధన్ రెడ్డి అధ్యక్షత వహించగా, ఈ కార్యక్రమంలో మాజీ ఎంఎల్ఏలు మైనంపల్లి హన్మంతరావు, మలిపెద్ది సుదీర్ రెడ్డి, కూన శ్రీశైలంగౌడ్, జడ్పి చైర్మన్ మలిపెద్ది శరత్ చంద్రారెడ్డి, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు నక్క ప్రభాకర్ గౌడ్, పరమేశ్వర్ రెడ్డి, బండి రమేష్, తూంకుంట అధ్యకుడు జెపాల్డి జ్యోపురెడ్డి. శ్రీగణేష్ తదితరులు పాల్గొన్నారు.





# నన్ను ఆశీర్వదించండి..!

**జయభేరి, మేడిపల్లి :**

మల్కాజ్ గిరి పార్లమెంట్ నియోజకవర్గం పరిధిలోని మేడ్చల్ అసెంబ్లీ నియోజకవర్గం నందు నిర్వహించిన బీఆర్ఎస్ పార్టీ నాయకుల సన్నాహక సమావేశంలో మల్కాజిగిరి పార్లమెంట్ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి, మాజీ మంత్రి, మేడ్చల్ నియోజకవర్గం ఎమ్మెల్యే మల్లారెడ్డి, ఎమ్మెల్సీ శంబిపూర్ రాజు, కూకట్ పల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, పీర్జాదిగూడ మేయర్ జక్క వెంకట్ రెడ్డి కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఈ నెల 24న జరిగే మల్కాజ్గిరి ఎం.పి అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి నామినేషన్ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పాల్గొనబోతున్నందున ఈ నామినేషన్ కార్యక్రమంలో మల్కాజిగిరి పార్లమెంట్ నియోజకవర్గ పార్టీ శ్రేణులు భారీ సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయవలసిందిగా పిలుపునిచ్చారు. మాజీ మంత్రి, మేడ్చల్ ఎమ్మెల్యే మల్లారెడ్డి మాట్లాడుతూ... మాజీ ముఖ్య మంత్రి కెసిఆర్ నాయకత్వంలోని బీఆర్ఎస్ ప్రభుత్వం నెంబర్ వన్ పరిపాలన అందించారన్నారు. కాంగ్రెస్ ఆరు గ్యారంటీలు అన్నారు అవి ఎక్కడికిపోయినాయో తెలవదుని ఏద్దేవా చేశారు. రానున్న పార్లమెంట్ ఎన్నికలలో మన బీఆర్ఎస్ పార్టీ తడాఖా చూపిద్దాం. మల్కాజ్గిరి పార్లమెంట్ నియోజకవర్గంలో అన్ని అసెంబ్లీ నియోజకవర్గాలలో బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులే ఉన్నారని కాబట్టి అందరం సమిష్టిగా కలిసి కాంగ్రెస్, బిజెపి పార్టీని ఓడగొట్టి బంపర్ మెజారిటీ తో గులాబీ జెండా ఎగరేద్దామని పార్టీ శ్రేణులకు దిశా నిర్దేశం చేశారు. మేడ్చల్ మల్కాజ్గిరి బీ ఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు గౌరవ ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు మాట్లాడుతూ.. ఆమలు కానీ ఆరు గ్యారెంటీలు ఇచ్చి ప్రజలను కాంగ్రెస్ మోసం చేస్తుందన్నారు.మహిళలయువతకు స్కూటీ ఇస్తా అన్నారు అవి ఎక్కడికిపోయినావ్ ఎవరికీ తెలియదు. రైతు బందుకు రాంరాం, కళ్యాణలక్ష్మి లక్ష రూపాయలతో పాటు తులం బంగారం ఇస్తామని మోసం చేశారు.

మల్కాజిగిరి పార్లమెంట్ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ.. కొడంగల్ లో తన్నితే మల్కాజ్ గిరి వచ్చి ఎంపీ అయ్యిందు మన మల్కాజ్గిరి ప్రజలకు కొరకు ఒక్క సారైనా పార్లమెంట్లో గోంతెత్తాడా అని ప్రశ్నించారు.. మళ్ళీ ఈ సారి కాంగ్రెస్ అభ్యర్థి సునీత మహేందర్ రెడ్డి ఎక్కడి నుంచో వచ్చి మల్కాజిగిరిలో పోటీ చేస్తున్నారు. వారికి కర్రు కాల్చి వాత పెట్టాలని మల్కాజిగిరి ప్రజలకు విజ్ఞప్తి చేశారు. బీజేపి అభ్యర్థి ఈటెల రాజేందర్ హుజురాబాద్, గజ్వేల్ లో తరిమెతే మల్కాజిగిరిలో వచ్చి పడ్డడు. హుజురాబాద్ గజ్వేల్ లో చెల్లిని రూపాయి మల్కాజిగిరిలో చెల్లుతుందా.. నేను ఇక్కడే మీ మధ్యనే ఉంటా నన్ను ఒక్కసారి ఆశీర్వదించండని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మేయర్లు, వైస్ చైర్మన్లు, మున్సిపల్ చైర్మన్లు, మున్సిపల్ వైస్ చైర్మన్లు, జడ్పిటిసిలు, ఎంపీపీలు, కార్పొరేటర్లు, కౌన్సిలర్లు, మాజీ సర్పంచులు, ఉద్యమకారులు, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.







# బీఆర్ఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశం

- పాల్గొన్న ఎమ్మెల్సీ శంభిపూర్ రాజు, ఎమ్మెల్యే మల్లారెడ్డి
- ఈ పార్లమెంట్ ఎన్నికలు కార్యకర్తలకు పరీక్ష లాంటివి - ఎమ్మెల్యే మల్లారెడ్డి

**జయభేరి, ఏప్రిల్ 22 :**

కాంగ్రెస్ వైఫల్యాలను ప్రజలకు వివరించాలి ఎమ్మెల్సీ శంభిపూర్ రాజు కాంగ్రెస్ డమ్మీ పార్టీ, బిజెపి చెల్లని రూపాయి బీఆర్ఎస్ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి ఈ నెల 24న మల్కాజ్ గిరి పార్లమెంట్ బీఆర్ఎస్ అభ్యర్థిగా రాగిడి లక్ష్మారెడ్డి నామినేషన్ దాఖలుకాంగ్రెస్ వైఫల్యాలను ప్రజలకు వివరించి వారిని చైతన్య వంతులను చేయాలని ఎమ్మెల్సీ శంభిపూర్ రాజు, ఎమ్మెల్యే మల్లారెడ్డిలు కార్యకర్తలకు పిలుపునిచ్చారు. మేడ్చల్ జిల్లా శామీర్ పేట్ మండలం అలియబాద్ లోని సీఎంఆర్ కన్వెన్షన్ హాలులో ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి వారు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ మన పార్టీ, మన అభ్యర్థి, మన భవిష్యత్తు కోసం పోరు చేయాల్సిన అవసరం ఉందని అన్నారు. ఈ పార్లమెంట్ ఎన్నికలు బీఆర్ఎస్ కార్యకర్తల భవిష్యత్తుకు ఎంతో ముఖ్యం అన్నారు. ఈ 20 రోజులు మన పార్టీ, మన అభ్యర్థి, మన భవిష్యత్తు కోసం కంకణబద్ధులై పని చేయాలన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ ఓడిపోలేదన్నారు. కొన్ని ప్రాంతాల్లో చిన్నచిన్న కారణాల వలన మాత్రమే మనం అధికారంలోకి రాలేకపోయామన్నారు. ఆయా కారణాల పునరాలోచన చేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. కేసీఆర్ నేతృత్వంలో బీఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాలను వివరిస్తూనే కాంగ్రెస్ పార్టీ చేసే అబద్ధపు వాగ్దానాలను ప్రజలకు అర్థమయ్యేలా వివరించాలన్నారు. గ్రామ గ్రామాన సాయంత్రం చీకటి పడ్డాక రచ్చబండలు, చౌరస్తాలు, కూడళ్ళ వద్ద చర్చలు పెట్టాలన్నారు. కాంగ్రెస్ వైఫల్యాలను వివరించి ప్రజలను చైతన్య వంతులను చేయాల్సిన అవసరం ఉందన్నారు. విద్యార్థులకు ల్యాప్ ట్యాప్ లు, స్కూటీలు వంటి మహిళల కోసం కురిపించిన వరాల జల్లులు ఏమయ్యాయని వారు ప్రశ్నించారు. దొంగమాటలు చెప్పుకుంటు పబ్బం గడుపుకోవడం మానేసి చిత్తశుద్ధితో ప్రజలకు ఇచ్చిన హామిలను నెరవేర్చాలని డిమాండ్ చేశారు. ఈ నెల 24న మల్కాజ్ గిరి పార్లమెంట్ బీఆర్ఎస్ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి నామినేషన్ వేయనున్నారని, ఈ నామినేషన్ కు పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ హాజరుకానున్నాని. ఈ కార్యక్రమానికి నియోజకవర్గం నుండి పెద్ద సంఖ్యలో కార్యకర్తలు తరలిరావాలని పిలుపునిచ్చారు. అనంతరం కేటీఆర్ సభ ఉంటుందని వెల్లడించారు. అనంతరం పార్లమెంట్ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ మల్కాజ్ గిరి పార్లమెంట్ పరిధిలో 2 కేంద్ర పార్టీలు ప్రజలకు చేసింది ఏమి లేదని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ డమ్మీ అయితే బిజెపి అభ్యర్థి చెల్లని రూపాయి అని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ కు ఓటు వేస్తే బిజెపి కి వేసినట్లే అని ఎద్దేవా చేశారు. ఈ సారి ఎన్నికల్లో తనను ఆశీర్వదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే మాదవరం కృష్ణారావు, ఎమ్మెల్సీ, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు శంబీపూర్ రాజు, బీఆర్ఎస్ నియోజకవర్గ ఇన్చార్జి చామకూర మహేందర్ రెడ్డి, మేయర్లు, మున్సిపల్ చైర్మన్ ఎంపీపీలు, జడ్పీటీసీలు, ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.








## జేఈఈ మెయిన్స్ లో సత్తా చాటిన ఎక్స్ లెన్సియా విద్యార్థులు

- 300 మార్కులకు 270 మార్కులు సాధించిన విద్యార్థి మహత్
- నూతన విధానాల వల్లే తమ కళాశాల కు ర్యాంకులు సాధ్యమవుతున్నాయి - ఎక్స్ లెన్సియా సంస్థ డైరెక్టర్ వెంకట్ మురికి

**జయభేరి, ఏప్రిల్ 22:**

కార్పొరేట్లో వాడే వెనుకటి పద్ధతుల కంటే ప్రత్యేకమైన భిన్నమైన పద్ధతులను వాడటం వల్లె ఎక్స్ లెన్సియ ఆధిపత్యం కొనసాగుతుందని ఆ సంస్థల డైరెక్టర్ వెంకట్ మురికి పేర్కొన్నారు. జేఈఈ మెయిన్స్ 2024లో ఎక్స్ లెన్సియ మరోసారి తన ఆధిపత్యం కొనసాగించిన సందర్భంగా సంతోషం వ్యక్తం చేస్తు మీడియాతో మాట్లాడారు. ఎన్టీఏ విడుదల చేసిన కీ ప్రకారం ఎక్స్ లెన్సియా విద్యార్థి మహత్ 300 మార్కులకు గాను 270 మార్కులు సాధించారని పేర్కొన్నారు. తెలుగు రాష్ట్రాల్లో ఎక్స్ లెన్సియా విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబర్చి గర్వ కారణంగా నిలిచారని సంతోషం వ్యక్తం చేశారు. కార్పొరేట్లో వాడే పాత పద్ధతుల కంటే ప్రత్యేకమై, భిన్నమైన విధానాన్ని తమ కళాశాల అధ్యాపక బృందం వ్యవహరించడం వల్లే ఈ విజయం సాధ్యమైందని వెల్లడించారు. అదేవిధంగా సీబీఎస్సి ఫలితాల్లో సైతం తమ కళాశాల విద్యార్థులు సత్తా చాటనున్నారని స్పష్టం చేశారు. జేఈఈ లో సుమారుగా 50 శాతానికి పైగా విద్యార్థులు 200 లకు పైగా మార్కులు సాధించి విజయకేతనం ఎగురవేస్తారని ధీమా వ్యక్తంచేశారు. ఈ కార్యక్రమంలో దర్శకుడు వెంకట్ మురికి, స్కూల్స్ అండ్ హాస్టల్స్ ఆపరేషన్స్ హెడ్ మిస్టర్ ఈశ్వరన్ ఆర్, హెడ్ ఆఫ్ ఆపరేషన్స్ వెస్ట్ జోన్ మిస్టర్ జంషెడ్, సికింద్రాబాద్ జోన్ ఆపరేషన్స్ హెడ్ శ్రీ సుధీర్, అకడమిక్ హెడ్ జాన్, సెంటర్ హెడ్స్ శామీర్ పేట బాయ్స్ రమేష్, సెంటర్హెడ్ శామీర్పేట బాలికలు, శ్రీ వెంకటేశ్వరులు, సీబీఎస్సీ అకడమిక్ ఇంచార్జ్ ఏకనాథ్, అకడమిక్ కోఆర్డినేటర్ రహీం, అనిల్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రతిపక్షాలకు ఓటు అడిగే హక్కు లేదు

- తుంకుంట లో విజయవంతమైన కాంగ్రెస్ జనజాతర సభ
- జనసంద్రంగా మారిన సీఎం రేవంత్ రెడ్డి సభ.. పట్నం సునీత మహేందర్ రెడ్డి కి పట్టం కట్టాలని కోరిన సీఎం రేవంత్ రెడ్డి



**జయభేరి, ఏప్రిల్ 22 :**

మేడ్చల్ జిల్లా శామీర్ పేట్ మండలం తుంకుంట మున్సిపాలిటీ పరిధిలో ఏర్పాటుచేసిన జన జాతర సభ జన సందోహం తో నిండి పోయింది. వివిధ ప్రాంతాల నుండి తరలివచ్చిన కార్యకర్తలు, నేతలతో సభా ప్రాంగణం కిక్కిరిసిపోయింది. కాగా ఈ జన జాతర సభకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముఖ్యఅతిథిగా విచ్చేశారు. ప్రత్యేక విమానంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విచ్చేయగా మల్కాజ్ గిరి పార్లమెంట్ అభ్యర్థి పట్నం సునీత మహేందర్ రెడ్డి, పార్లమెంట్ ఇంచార్జ్ మైనంపల్లి హనుమంతరావు, జిల్లా అధ్యక్షుడు సింగిరెడ్డి వర్ధన్ రెడ్డి, నియోజకవర్గం ఇంచార్జ్ తోటకూర వజ్రెష్ యాదవ్, మాజీ ఎమ్మెల్యే మలిపెద్ది సుధీర్ రెడ్డిలు ఘన స్వాగతం పలికారు. సాయంత్రం 5:30 గంటలకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సభాస్థలికి చేరుకోగా ఒక్కసారిగా సభా ప్రాంగణంలో జనం కేరింతలు కొట్టారు. ప్రత్యేక విమానంలో ఎలిపాడ్ వద్ద దిగిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి రెండు కిలో మీటర్ల దూరంలో ఉన్న సభాస్థలి వరకు భారీ ర్యాలీతో చేరుకున్నారు. సభలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి 6. 10 నుంచి ప్రసంగాన్ని మొదలుపెట్టి 6. 32 వరకు ధారాళంగా మాట్లాడారు. ముఖ్యంగా ప్రతిపక్షాలు తీరును ఆయన ఎండగట్టారు. మల్కాజ్ గిరి పార్లమెంట్ సీటు కాంగ్రెస్ దే నని స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి మాట్లాడినంత సేపు సభలో జనం ఉత్సాహంగా కేరింతలు కొట్టారు. అంతకుముందు సభాస్థలిపై మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు భీమిడి జైపాల్ రెడ్డి ముఖ్యమంత్రికి స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జి మంత్రి శ్రీధర్ బాబు, మాజీ ఎమ్మెల్యే లు సుధీర్ రెడ్డి, కూన శ్రీశైలం గౌడ్, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి చాడ వెంకట రెడ్డి, పార్లమెంట్ ఇంచార్జ్, మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు, ఏఐసీసీ కార్యదర్శి మధుయాష్కి, జడ్పీ చైర్మన్ శరత్ చంద్రారెడ్డి, మేడ్చల్ నియోజకవర్గ ఇంచార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్, జిల్లా అధ్యక్షుడు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి, రాష్ట్ర నాయకుడు నక్క ప్రభాకర్ గౌడ్, సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు బాల మల్లేష్, ఆజ్ కమిటీ సభ్యుడు ముజీబొద్దిన్, తుంకుంట మున్సిపల్, శామీర్ పేట, మూడు చింతలపల్లి మండలాల అధ్యక్షులు భీమిడి జైపాల్ రెడ్డి, శంకర్ గౌడ్, నర్సింలు యాదవ్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## సీఎం రేవంత్ రెడ్డి సభలో డ్రోన్ కెమెరాల కలకలం

- మేడ్చల్ జిల్లా అంతాయిపల్లిలో ఘటన... నిర్వాహకులపై కేసు నమోదు చేసిన పోలీసులు

**జయభేరి, ఏప్రిల్ 22 :**

ఎలాంటి అనుమతులు లేకుండా డ్రోన్ ను ఎగరవేసిన సంఘటన ముగ్గురిపై కేసు నమోదు చేశారు శామీర్ పేట్ పోలీసులు. తుంకుంట మున్సిపాలిటీ పరిధిలోని అంతాయిపల్లిలో సోమవారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యటనలో భాగంగా కొందరు డ్రోన్ ను ఎగరవేశారు. ఈ విషయాన్ని గమనించిన పోలీసులు వెంటనే డ్రోన్ తో పాటు నిర్వాహకులైన ఎండీ ఇద్రీస్, గణేష్ రెడ్డి, అక్షయ్ లను అదుపులోకి తీసుకున్నారు. ఎలాంటి అనుమతి లేకుండా డ్రోన్ కెమెరాను వాడినందుకు, దీని వల్ల వీఐపీకి ప్రమాదం జరిగే అవకాశం ఉన్నందున వారిపై కేసు నమోదు చేయడం జరిగిందని సిఐ శ్రీనాథ్ తెలిపారు. ఎలాంటి అనుమతులు లేకుండా డ్రోన్ కెమెరాను ఎగురవేయకూడదని అలా ఎగురవేసిన వారిపై చట్టరిత్యా చర్యలు తీసుకోవడం జరిగుతుందని హెచ్చరించారు.

పదిహేడో సీజన్‌లో రాజస్థాన్ రాయల్స్ ఏడో విక్టరీ కొట్టింది. సొంత ఇలాకాలో ఓపెనర్ యశస్వీ జైస్వాల్(104 నాటౌట్) సెంచరీతో కదం తొక్కగా ముంబై ఇండియన్స్‌ను చిత్తుగా ఓడించింది. ఈ సీజన్ భారీ స్కోర్ బాకీపడ్డ యశస్వీ. ముంబై బౌలర్లను చితక్కొట్టి శతక గర్జన చేశాడు. దాంతో, రాజస్థాన్ 9 వికెట్ల తేడాతో గెలుపొందింది. కెప్టెన్ సంజు శాంసన్(38 నాటౌట్) సాధికార ఇన్నింగ్స్‌తో మెరిశాడు. దాంతో, ముంబై ఖాతాలో ఐదో ఓటమి చేరింది.




# ముంబైపై రాజస్థాన్ జయభేరి

## యశస్వీ అజేయ సెంచరీ.. రాయల్స్ షో... జైస్వాల్ సూపర్‌సెంచరీ..

## ముంబైపై రాజస్థాన్ ఘన విజయం.. సందీప్‌శర్మకు ఐదు వికెట్లు

గత వారం రోజులుగా ఉత్కంఠ పోరాటాలు. ఆఖరి ఓవర్ థ్రిల్లర్‌లు.. కానీ, ఈసారి అవేమీ లేవు. తొలి ఓవర్‌లోనే వికెట్ కోల్పోయిన ముంబై చివరకు 180 పరుగుల లక్ష్యాన్ని నిర్దేశించింది. టేబుల్ టాపర్ అయిన రాజస్థాన్ జట్టు ఏమాత్రం తడబడకుండా ఆడి విజేతగా నిలిచింది. మోస్తరు టార్గెట్ అయినా ఓపెనర్లు యశస్వీ(104 నాటౌట్), బట్లర్(35) ధనాధన్ ఆడారు. బుమ్రా మినహా అందర్నీ ఉతికేస్తూ స్కోర్ బోర్డును ఉరికించారు. ఈ జోడీ తొలిసారి 50పైగా రన్స్ జోడించి రాజస్థాన్ విజయానికి బలమైన పునాది వేసింది. అయితే.. స్ట్రాటజిక్ టైమ్‌లో వర్షం పడడంతో అంపైర్లు కాసేపు మ్యాచ్‌ను నిలిపివేశారు. అప్పటికి రాజస్థాన్ స్కోర్ 61/0.
వాన తగ్గాక 10:45కు యథావిధిగా మ్యాచ్ షురూ అయింది. ఈ జోడీని విడదీసేందుకు పాండ్యా.. పీయూష్ చావ్లాకు బంతి ఇచ్చి సక్సెస్ అయ్యాడు. ఆ తర్వాత శాంసన్ జతగా యశస్వీ మరింత దూకుడుగా ఆడాడు. సిక్సర్లతో చెలరేగి ఈ సీజన్‌లో తొలి హాఫ్ సెంచరీ బాదేశాడు. అదే ఊపులో రెండో ఐపీఎల్ సెంచరీ సాధించి రాజస్థాన్‌కు అద్భుత విజయాన్ని అందించాడు.
టాస్ గెలిచి బ్యాటింగ్ తీసుకున్న ముంబై 179 రన్స్ కొట్టింది. 54 పరుగులకే మూడు వికెట్లు కోల్పోయిన పాండ్యా సేన ఆ మాత్రం స్కోర్ చేసిందంటే అదంతా తిలక్ వర్మ(65), నేహల్ వధేరా(49)ల చలవే. జోరుమీదున్న ఈ ఇద్దరినీ సందీప్ శర్మ వెనక్కి పంపి రాజస్థాన్‌ను పోటీలోకి తెచ్చాడు. ఆఖరి ఓవర్లో ముగ్గుర్ని ఔట్ చేసి ఐదు వికెట్లు ఖాతాలో వేసుకున్నాడు.
ఐపీఎల్ 17లో వరుస విజయాలతో దూకుడుమీదున్న రాజస్థాన్ రాయల్స్ సొంత ఇలాఖాలో ముంబై ఇండియన్స్‌ను చిత్తుచేసి ప్లేఆఫ్స్ బెర్తును దాదాపు ఖాయం చేసుకుంది. జైపూర్ వేదికగా జరిగిన మ్యాచ్‌లో ముంబైని 9 వికెట్ల తేడాతో చిత్తుచేసింది. సందీప్ శర్మ (5/18) ఐదు వికెట్ల ప్రదర్శనకు తోడు బౌల్ట్ (2/32) బౌలింగ్ మెరుపుల ధాటికి మొదట బ్యాటింగ్ చేసిన ముంబై.. 20 ఓవర్లలో 179 పరుగులకే పరిమితమైంది. తిలక్ వర్మ (45 బంతుల్లో 65, 5 ఫోర్లు, 3 సిక్సర్లు), నెహాల్ వధెర (24 బంతుల్లో 49, 3 ఫోర్లు, 4 సిక్సర్లు) రాణించారు.
అనంతరం ఛేదనలో రాజస్థాన్ ఓపెనర్ యశస్వీ జైస్వాల్ (60 బంతుల్లో 104 నాటౌట్, 9 ఫోర్లు, 7 సిక్సర్లు) సెంచరీతో కదం తొక్కడంతో 18.4 ఓవర్లలోనే ఒక్క వికెట్ మాత్రమే కోల్పోయి లక్ష్యాన్ని పూర్తిచేసింది. సందీప్‌కు 'మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్' అవార్డు దక్కింది.
టాస్ గెలిచి మొదట బ్యాటింగ్ చేసిన ముంబై బౌల్ట్, సందీప్ పేస్‌కు బెంబేలెత్తిపోయింది. టాపార్డర్‌లో ఇషాన్ డకౌట్ అవగా రోహిత్ (6), సూర్య(10) విఫలమయ్యారు. నాలుగో స్థానంలో వచ్చిన తిలక్ వర్మ.. నబీ (23)తో కలిసి ముంబై ఇన్నింగ్స్‌ను చక్కదిద్దాడు. 4వ వికెట్‌కు ఈ జోడీ 32 పరుగులు జోడించింది. నబీని ఔట్ చేయడం ద్వారా రాజస్థాన్ స్పిన్నర్ యుజ్వేంద్ర చాహల్ ఐపీఎల్‌లో 200వ వికెట్ తీసిన తొలి బౌలర్‌గా రికార్డులకెక్కాడు. నబీ నిష్క్రమించినా వధెర రాకతో ముంబై స్కోరుబోర్డు పరుగులు పెట్టింది.
తిలక్‌వధెర రాజస్థాన్ స్పిన్నర్లపై ఎదురుదాడికి దిగి ఐదో వికెట్‌కు 99 పరుగులు జోడించడంతో ఆ జట్టు గౌరవప్రదమైన స్కోరు సాధించింది.
జైస్వాల్ అదుర్స్ : ఛేదనలో రాయల్స్‌కు అదిరిపోయే ఆరంభం దక్కింది. జైస్వాల్, బట్లర్ (35) తొలి వికెట్‌కు 7.6 ఓవర్లలోనే 74 పరుగులు జోడించారు. ఈ సీజన్‌లో వరుసగా విఫలమవుతున్న జైస్వాల్ ఈ మ్యాచ్‌లో ముంబై బౌలర్లను ఆటాడుకున్నాడు.
వర్షం అంతరాయం తర్వాత బట్లర్ ఔట్ అయినా సంజూ శాంసన్ ( 38 నాటౌట్) తో కలిసి రాజస్థాన్‌ను లక్ష్యం దిశగా నడిపించాడు. 30 బంతుల్లోనే 50 రన్స్ పూర్తిచేసిన అతడు.. అర్ధ శతకం తర్వాత మరింత దూకుడుగా ఆడి 59 బంతుల్లోనే ఐపీఎల్ కెరీర్‌లో రెండో శతకం పూర్తిచేశాడు. జైస్వాల్ బాదుడుకు తోడు ముంబై ఫీల్డర్ల చెత్త ఫీల్డింగ్ రాజస్థాన్ బ్యాటర్లకు కలిసొచ్చాయి.

**సంక్షిప్త స్కోర్లు**

ముంబై : 20 ఓవర్లలో 179/9 (తిలక్ 65, వధెర 49, సందీప్ 5/18, బౌల్ట్ 2/32).
రాజస్థాన్ : 18.4 ఓవర్లలో 183/1 (జైస్వాల్ 104 నాటౌట్, సంజూ , చావ్లా 1/33)



# మహిళలు హనుమాన్ జయంతి రోజు పూజ చేస్తున్నారా?

- హనుమాన్ జయంతి రోజు మహిళలు ఆంజనేయ స్వామిని పూజించేటప్పుడు కొన్ని విషయాలు తప్పనిసరిగా తెలుసుకోవాలి. వాటి ప్రకారమే హనుమంతుడిని పూజించాలి.

హనుమంతుడిని కలియుగ దైవంగా భావిస్తారు. ఇప్పటికే హనుమంతుడు జీవించే ఉన్నాడని చాలామంది నమ్ముతారు. భక్తి, విధేయతకు ప్రతిరూపంగా హనుమంతుడిని పూజిస్తారు. మంగళవారం హనుమంతుడికి అంకితం చేసిన రోజు. అందుకే ఆరోజు ఆంజనేయుడు అనుగ్రహం కోరుతూ ఉపవాసం పాటిస్తారు.
ప్రతి సంవత్సరం చైత్ర శుక్ల పౌర్ణమి రోజున హనుమాన్ జయంతి జరుపుకుంటారు. ఈ ఏడాది ఏప్రిల్ 23న వచ్చింది. ఆచారాల ప్రకారం బజరంగబలిని పూజించడం వల్ల శుభ ఫలితాలు కలుగుతాయి. అయితే ఈ కాలంలో హనుమాన్ చాలీసా పఠించడం, దానధర్మాలు వంటివి చేయడం వల్ల హనుమంతుని అనుగ్రహం మీకు లభిస్తుంది. ఆంజనేయుడిని హృదయపూర్వకంగా ఆరాధించడం వల్ల మానసిక ప్రశాంతత పొందడంతో పాటు నిర్భయంగా ఉంటారు. బజరంగబలిని ఆరాధించే విషయంలో మాత్రం పురుషులు, స్త్రీలకు సమాన స్థాయిలో అనుమతులు ఉండవు. హనుమంతుడిని పూజించేటప్పుడు మహిళలు అనేక జాగ్రత్తలు తీసుకోవాలి. ఎందుకంటే ఆయన ఆజన్మ బ్రహ్మచారిగా చెప్తారు. అది మాత్రమే కాకుండా ప్రపంచంలోనే స్త్రీలందరిని తన తల్లిగా భావిస్తాడు. హనుమాన్ జయంతి రోజు పూజ సమయాన్ని తెలుసుకోవడం చాలా ముఖ్యం. శుభ సమయంలో చేయని పూజ ప్రతికూల ఫలితాలను ఇస్తుంది. ఈరోజు ఉద్యమా 4.20 గంటల నుంచి 5.04 గంటల వరకు బ్రహ్మ ముహూర్తం ఉంటుంది. అభిజిత్ ముహూర్తం ఉదయం 11.53 గంటల నుంచి మధ్యాహ్నం 12.46 వరకు ఉంది. హనుమంతుడి ఆరాధనకు సమయం ఉదయం 9.03 గంటల నుంచి 10.41 గంటల వరకు ఉంది. హనుమంతుడి విగ్రహాన్ని పూజించేటప్పుడు మహిళలు పొరపాటున కూడా ఆయన పాదాలను తాకకూడదు. ఎందుకంటే హనుమంతుడు ప్రపంచంలోనే ప్రతి స్త్రీని తన తల్లిగా భావిస్తాడు. అందుకే దూరం నుంచి మాత్రమే ఆయనను పూజించాలి. ఈ సమయంలో మహిళలు హనుమంతుడిని పంచామృతంతో అభిషేకం చేయకూడదు. పురుషులు చేయవచ్చు.
హనుమాన్ కి మహిళలు చోళం, సింధూరం సమర్పించకూడదు. అయితే పూలదండను తయారుచేసి పురుషులతో దండ వేయించి నమస్కరించుకోవచ్చు. ఈ సమయంలో మీరు బజరంగబలి కోసం ప్రసాదాన్ని తయారు చేయొచ్చు. కానీ అది మీరు సమర్పించకూడదు. పురుషులకు ఇచ్చి దేవుడికి నైవేద్యంగా పెట్టించాలి. మహిళలు బజరంగ్ బాన్ పఠించకూడదు. అలా చేయడాన్ని అశుభంగా భావిస్తారు. హనుమాన్ చాలీసా మాత్రం పఠించకూడదు. స్త్రీలు హనుమంతునికి వస్త్రాలు, యాగ్నోపవీతం కూడా సమర్పించకూడదు. హనుమంతుడిని సనాతన ధర్మంలో భక్తుల కోరికలు తీర్చేవాడిగా నమ్ముతారు. శ్రీరామ నామం ఎక్కడ ఉంటే అక్కడ హనుమంతుడు ఉంటాడని భక్తుల విశ్వాసం. హనుమంతుని ఆశీర్వాదం ఉంటే ఎటువంటి భయాలు చుట్టుముట్టలేవు. వారి జాతకంలో ఉన్న ఏలినాటి శని, అర్థాష్టమ శని ప్రభావాలు కూడా తగ్గుతాయి. మహిళలు మంగళవారం ఉపవాసం పాటించవచ్చు. దీనిపై ఎలాంటి ఆంక్షలు లేవు. ఒకవేళ ఉపవాసం ఉంటే ఉప్పు, ధాన్యాలు తినకూడదు. మహిళలు తమ చేతులతో హనుమంతుడికి ప్రసాదాన్ని తయారు చేయవచ్చు. కానీ సమర్పించకూడదు. హనుమాన్ చాలీసా, హనుమాన్ అష్టకం, సుందరకాండ మొదలైన వాటిని పఠించవచ్చు. ధూప, దీపం, పువ్వులు మొదలైన వాటిని సమర్పించి పూజ చేయవచ్చు.



# గుండె ఆరోగ్యానికి ఉపయోగపడే వ్యాయామాలు



- గుండెను ఆరోగ్యంగా ఉంచుకోవాలి. ఇందుకోసం కాస్త శారీరక శ్రమం కూడా అవసరం. హృదయాన్ని పదిలంగా ఉంచుకునేందుకు రోజూ కొన్ని వ్యాయామాలు చేయాలి.

మీ ఆరోగ్యానికి మీరు చేయగలిగిన ఉత్తమమైన విషయాలలో మీ హృదయాన్ని బలోపేతం చేయడం ఒకటి. మీ గుండె, మొత్తం ఆరోగ్యాన్ని బలోపేతం చేయడానికి వ్యాయామం ఒక గొప్ప మార్గం. నిజానికి వ్యాయామం చేయకపోతే గుండె జబ్బులు వచ్చే అవకాశం రెండింతలు ఎక్కువ.
మీకు ఇప్పటికే గుండె జబ్బులు ఉంటే లేదా మీ గుండె ఆరోగ్యం గురించి ఆందోళన చెందుతుంటే, మీరు క్రమం తప్పకుండా వ్యాయామం చేయాలి. గుండె ఆరోగ్యంగా ఉండాలంటే వారానికి కనీసం 150 నిమిషాలు మితమైన వ్యాయామం చేయాలని నిపుణులు సిఫార్సు చేస్తున్నారు. మీ హృదయాన్ని బలోపేతం చేయడానికి ఉత్తమ వ్యాయామాలు ఏమిటో తెలుసుకోండి.

**రోజూ నడవాలి**

చాలా సులభమైన వ్యాయామంలా అనిపించవచ్చు. కానీ నడక, ముఖ్యంగా చురుకైన నడక మీ హృదయాన్ని బలోపేతం చేయడానికి గొప్ప మార్గం. చురుకైన నడక మీ హృదయ స్పందన రేటును పెంచుతుంది, ఇతర రకాల వ్యాయామాల కంటే సులభంగా ఉంటుంది. మీరు ఎప్పుడైనా ఎక్కడికైనా నడవవచ్చు. మీకు కావలసిందల్లా మంచి సౌకర్యవంతమైన బూట్లు. రోజుకు కనీసం 60 నిమిషాలు నడవండి.

**బరువు శిక్షణ**

బరువు శిక్షణ కండరాల బలాన్ని పెంపొందించడానికి, కొవ్వును కాల్చడానికి మీకు సహాయపడుతుంది. మీరు బరువు శిక్షణ కోసం జిమ్‌కి వెళ్లవచ్చు. అయితే మీరు ఇంట్లో మీ స్వంత వ్యాయామాలను కూడా చేయవచ్చు. పుష్‌అప్‌లు, స్క్వాట్‌లు, పుల్ అప్‌లు కండరాలను బలోపేతం చేయడానికి, ఎముక, గుండె ఆరోగ్యానికి దోహదం చేస్తాయి.

**స్విమ్మింగ్ ఉపయోగాలు**

స్విమ్మింగ్ అనేది కేవలం రిఫ్రెష్ వ్యాయామం మాత్రమే కాదు. స్విమ్మింగ్ పాఠాలు తీసుకోవడం అనేది పూర్తి శరీర వ్యాయామం. ఇది మీ శరీరాన్ని మాత్రమే కాకుండా మీ హృదయాన్ని కూడా బలపరుస్తుంది. ఇతర రకాల వ్యాయామాల మాదిరిగా కాకుండా ఈత మీ శరీరాన్ని బలోపేతం చేయడానికి ఉపయోగపడుతుంది.

**యోగాతో ఆరోగ్యం**

యోగా అనేది కఠినమైన వ్యాయామంలా అనిపించకపోయినా, యోగా మీ గుండె ఆరోగ్యానికి గొప్పది. యోగా చేయడం వల్ల మీ కండరాలు బలపడతాయి. వాటిని సరైన అమరికలోకి తీసుకురావచ్చు. కొన్ని రకాల యోగా మీ హృదయ స్పందన రేటును పెంచుతుంది. అదే సమయంలో మీ రక్తపోటును తగ్గిస్తుంది.

**సైక్లింగ్ చేయాలి**

సైక్లింగ్ మీరు ఊహించిన దాని కంటే ఎక్కువ ప్రయోజనాలను అందిస్తుంది. సైక్లింగ్ గుండె జబ్బుల ప్రమాదాన్ని తగ్గిస్తుంది. ఇది మీ హృదయ స్పందన రేటును పెంచడంలో సహాయపడుతుంది. సైక్లింగ్ మీ మానసిక ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది.

**స్కిప్పింగ్ తప్పనిసరి**

స్కిప్పింగ్ అనేది సులభమైన, మంచి వ్యాయామం. ఇది మీ హృదయ స్పందన నిమిషానికి 150180 బీట్స్‌లో ఉంచుతుంది. ఇది రక్తం ఎక్కువ ఒత్తిడితో ప్రవహించేలా చేస్తుంది. శరీరాన్ని పూర్తిగా శుభ్రపరుస్తుంది. మీ శరీరం అంతటా ఆక్సిజన్, పోషకాల బదిలీ సామర్థ్యాన్ని పెంచుతుంది. ఈ వ్యాయామం కోసం, మీకు పెద్ద స్థలం అవసరం లేదు. ఎప్పుడైనా చేయవచ్చు. రోజుకు 15 నిమిషాలు సరిపోతుంది.

# మూవీభేరి



## బంపరాఫర్ కొట్టేసింది..

గత ఏడాది కళ్లు మూసుకొని సినిమాలకు సంతకాలు చేసేసినట్టుంది శ్రీలీల. దాదాపుగా నెలకొక సినిమా విడుదలైంది. అయితే, వాటిలో భగవంత్‌కేసరి, గుంటూరుకారం మినహా మిగతా ఏ సినిమా కూడా ఈ ముద్దుగుమ్మకు కలిసిరాలేదనే చెప్పాలి. అందుకే ఈ ఏడాది మాత్రం ఆచితూచి సినిమాలను ఎంపిక చేసుకుంటున్నది. అందుతున్న సమాచారం మేరకు ఈ అందాలభామకు అదృష్టదేవత తమిళ్‌లో తలుపుతట్టిందని తెలుస్తున్నది. మైత్రీ మూవీమేకర్స్‌వారు అజిత్ హీరోగా తమిళంలో నిర్మిస్తున్న చిత్రం 'గుడ్ బ్యాడ్ అగ్లీ'. ఈ చిత్రంలో కథానాయికగా శ్రీలీలను ఎంపిక చేసినట్టు విశ్వసనీయ సమాచారం. ఈ మేరకు చిత్రబృందం ఇప్పటికే ఆమెను సంప్రదించారని, కథ నచ్చడంతో ఆమె కూడా అంగీకారం తెలిపిందని పేర్కొంటూ తమిళనాట కథనాలు చక్కర్లు కొడుతున్నాయి. ఇదే గనుక నిజమైన శ్రీలీల పంట పండినట్టే. కారణం అధిక్ రవిచంద్రన్ దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రంపై తమిళనాట భారీ అంచనాలు ఉన్నాయి. తమిళంలో తొలి అవకాశమే అజిత్ లాంటి సూపర్‌స్టార్‌తో రావడం అంటే చిన్న విషయం కాదు కదా.




## మిసెస్ ఇండియా రన్నరప్‌గా హైదరాబాద్ టెక్కి

మిసెస్ ఇండియా 2024 అందాల పోటీల్లో హైదరాబాద్‌కు చెందిన సాఫ్ట్‌వేర్ ఇంజనీర్ శ్రుతి చక్రవర్తి సత్తా చాటింది. భారత్24 సమర్పణలో ఈ నెల (ఏప్రిల్) 16వ తేదీన రాజస్థాన్‌లోని జైపూర్‌లో గ్లామానంద్ గ్రూప్.. మిసెస్ ఇండియా2024 అందాల పోటీలను అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించారు. ఈ అందాల పోటీల్లో పాల్గొన్న శ్రుతి చక్రవర్తి మొదటి రన్నరప్‌గా నిలిచి సత్తా చాటింది. 20 మంది కంటెస్టెంట్స్ తో పోటీపడిన శ్రుతి చక్రవర్తి తన అందం, ఆకర్షణతో అందరి హృదయాలను గెలుచుకుంది. ఇక పోటీల అనంతరం.. శ్రుతి చక్రవర్తి హైదరాబాద్‌కు తిరిగిరగా.. ఈ క్రమంలో ఆమెను ఘనమైన స్వాగతం వచ్చింది

## శర్వా సినిమాలో రాజశేఖర్





హీరోగా గర్వించదగ్గ ప్రస్థానం డా.రాజశేఖర్‌ది. జనహృదయాల్లో చిరస్థాయిగా నిలిచుండే సినిమాల్లో నటించారాయన. నటుడిగా ఈ అల్లరిప్రియుడు ఎప్పటికీ జనప్రియుడే. ఆయన సెకండ్ ఇన్నింగ్స్ మొదలుపెట్టారు. రీసెంట్‌గా నితిన్ హీరోగా చేసిన 'ఎక్స్‌ట్రార్డినరీ మ్యాన్'లో ఓ కీలక పాత్ర పోషించిన రాజశేఖర్, త్వరలో శర్వానంద్ హీరోగా రూపొందుతోన్న చిత్రంలో ప్రత్యేక పాత్ర పోషించనున్నారు. యూవీ క్రియేషన్స్ పతాకంపై అభిలాష్‌రెడ్డి దర్శకత్వంలో ఈ చిత్రం రూపొందుతున్నది. రాజశేఖర్ ఇటీవలే ఈ సినిమా సెట్‌లోకి ఎంట్రీ ఇచ్చినట్టు సమాచారం. ఈ సినిమాలో ఆయనది ఫుల్‌లెంత్ కేరక్టర్ అని తెలుస్తున్నది. అయితే.. అది నెగెటివ్ పాత్ర మాత్రం కాదట. శర్వానంద్ 36వ చిత్రంగా రానున్న ఈ సినిమాలో మాళవిక నాయర్ కథానాయిక.



## చెయ్యి పట్టుకోవే చిన్నారి మైనా..

తల్లీకూతుళ్ల అనుబంధమే ప్రధానాంశంగా తెరకెక్కుతున్న పాన్ ఇండియా చిత్రం 'శబరి'. వరలక్ష్మీ శరత్‌కుమార్ ప్రధానపాత్ర పోషించిన ఈ చిత్రానికి అనిల్ కాట్జ్ దర్శకుడు. మహేంద్రనాథ్ కూండ్ల నిర్మాత. వచ్చే నెల 3న సినిమా విడుదల కానుంది. ప్రచారంలో భాగంగా ఈ చిత్రంలోని పాటను మేకర్స్ విడుదల చేశారు. 'నా చెయ్యి పట్టుకోవే చిన్నారి మైనా.. మబ్బుల్లో తేలిపోదా రివ్వు రివ్వునా..' అంటూ సాగే ఈ పాటను రహమాన్ రాయగా, గోపీసుందర్ స్వరపరిచారు. అమృతా సురేశ్ ఆలపించారు. తెలుగుతో పాటు హిందీ, తమిళ, మలయాళ, కన్నడ వెర్షన్స్‌లో కూడా ఈ పాటను విడుదల చేయడం విశేషం. వరలక్ష్మీ శరత్‌కుమార్, వివేక్ష మీద తెరకెక్కిన ఈ పాటను కొడైకొనాల్ కొండల్లోని అందమైన ప్రదేశాల్లో చిత్రీకరించారు. తల్లీకూతుళ్లిద్దరూ విహారయాత్రకు వెళ్లే సమయంలో వచ్చే పాట ఇదని విజువల్స్ చెబుతున్నాయి. కథలో కీలక సందర్భంలో ఈ పాట వస్తుందని, భావోద్వేగాలతో కూడిన సైకలాజికల్ థ్రిల్లర్ ఇదని నిర్మాత తెలిపారు. గణేశ్ వెంకట్రామన్, శశాంక్, మైమ్ గోపీ, సునయన తదితరులు ఇతర పాత్రలు పోషిస్తున్న ఈ చిత్రానికి రచనా సహకారం: సన్నీ, నాగబాబు, కెమెరా: రాహుల్ శ్రీవత్సవ, నాని చమిడిశెట్టి.

Printed and Published & Owned by MOTHE RAGHU THIRUPATHI REDDY, Printed at DOLPHIN GRAPHICS, #24-88/1, L.N. Colony, IDA Uppal, Hyderabad, Medchal-Malkajgiri, telangana-500039.
Published at # 2-20-2/71/C, Ganesh Nagar, Uppal, Hydrebad, Medchal-Malkajgiri-500039. Editor: M. R. Thirupathi Reddy. Cell: 9391 544 889 RNI No: TELTEL12264. email: jayabherinews@gmail.com, www.jayabheridaily.com